ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -28 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 14 జనవరి 2026



## పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్

### గిగ్ వర్కర్లపై ఒత్తిడి తగ్గించే విధంగా కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, **జనవరి 13, ఆంధ్ర ప్రగతి**
టెన్ మినట్స్ ఛాలెంజ్‌పై కేంద్రం తీవ్రంగా స్పందించింది. దీనిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల బ్లింకిట్, జెప÷-టో ఇతర క్విక్ కామర్స్, ఫుడ్ డెలివరీ సంస్థలు కేవలం పది నిమిషాల్లో డెలివరీ సదుపాయాన్ని అందిస్తున్నామని ప్రకటనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై గిగ్ వర్కర్స్(డెలివరీ ఏజెంట్స్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రిపేర్, ట్రాఫిక్ వల్ల తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని వాపోతున్నారు. **మిగతా 2లో...**



## వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

ఒక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే

అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి

వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే

2లో.


# స్కిల్ కేసులో బాబు కి క్లీన్ చిట్..!

### స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు భారీ ఊరట!

**స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో నిధుల దుర్వినియోగం ఆరోపణలతో కేసు**

**ఈ కేసులో 53 రోజుల పాటు జైల్లో ఉన్న చంద్రబాబు**

**కేసును కొట్టేసిన విజయవాడ ఏసీబీ కోర్టు**



అమరావతి, **జనవరి 13, ఆంధ్ర ప్రగతి**
స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఆయనతో పాటు మరో 36 మందిపై నమోదైన క్రిమినల్ కేసును విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం సోమవారం కొట్టివేసింది. కేసులో ఎలాంటి సాక్ష్యాధారాలు లభించలేదని, ఇది 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ల (వాస్తవ దోషం) అని నిర్ధారిస్తూ రాష్ట్ర నేర పరిశోధన విభాగం (సీఐడీ) దాఖలు చేసిన తుది నివేదికను న్యాయస్థానం ఆమోదించింది. ఈ నిర్ణయంతో నిందితులపై ఉన్న అభియోగాలన్నీ రద్దయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో ఇదే కేసులో 2023 సెప్టెంబర్ 9న చంద్రబాబును సీఐడీ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. మిగతా 2లో...




## నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు...

### కుటుంబ సభ్యులతో కలిసి సంబరాల్లో సీఎం చంద్రబాబు,లోకేశ్ సందడి

**ముగ్గుల పోటీలు, విద్యార్థుల క్రీడలను తిలకించిన నేతలు**

**గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన చంద్రబాబు, భువనేశ్వరి**



చంద్రగిరి ,**జనవరి 13, ఆంధ్ర ప్రగతి**
ఏపీ సీఎం చంద్రబాబు స్వగ్రామం నారావారిప్లలెలో సంక్రాంతి సంబరాలు ఘనంగా మొదలయ్యాయి. ఈ సంబరాల్లో సీఎం చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి లోకేశ్, నారా బ్రాహ్మణి, దేవాంశ్, బాలకృష్ణ సతీమణి వసుంధర, తేజస్విని, శ్రీభరత్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రజలతో కలిసి సరదాగా గడిపారు. తన నివాసం ముందున్న మైదానంలో చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించినమిగతా 2లో...

## సీఎం, మంత్రి, ఐఏఎస్ అధికారిణిపై పోస్టులు...

## సజ్జనార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు

**అవమానకరమైన కంటెంట్‌పై నమోదైన రెండు కేసుల విచారణకు ప్రత్యేక బృందం**

**హైదరాబాద్ సీపీ వి.సి. సజ్జనార్ నేతృత్వంలో 8 మంది సభ్యులతో సిట్ ఏర్పాటు**

**సీఎం మార్ఫ్ ఫొటో, ఐఏఎస్ అధికారిణిపై ఫేక్ న్యూస్ కేసులపై దర్యాప్తునకు ఆదేశాలు**

**జనవరి 13, ఆంధ్ర ప్రగతి**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఓ మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిణిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో అవమానకరమైన, అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ చేసిన రెండు కేసుల దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసుల లోతైన విచారణ కోసం డీజీపీ శివధర్ రెడ్డి 8 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు మిగతా 2లో...



## తెలుగువారి గొప్ప పండుగ సంక్రాంతి..!

భారతీయ సంస్కృతిలో పండగలది విశేష స్థానం.


భోగిపళ్లు పోయడం తెలుగువారి ఆచారం

6లో.



## పవన్‌ను అభినందించిన ప్రధాని నరేంద్ర మోదీ

**పవన్ క్రమశిక్షణ, నిబద్ధత యువతకు ఆదర్శమని కొనియాడిన ప్రధాని**



2లో.

# 18న మేడారం

## తరలివస్తున్న ప్రభుత్వం

**అభివృద్ధి పనులకు సిఎం చేతులమీదుగా ప్రారంభం**

**అదేరోజు కేబినేట్ భేటీ కూడా ఇక్కడే ఏర్పాటు**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క**

ములుగు, **జనవరి 13, ఆంధ్ర ప్రగతి**
మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. 2లో...



## సార్లంకపల్లె బాధితులకు సీఎం అండ..


**ప్రతి కుటుంబానికి కొత్త ఇల్లు, తక్షణ సాయం**

కాకినాడ సార్లంకపల్లె అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్ష

ఇళ్లు కోల్పోయిన 38 కుటుంబాలకు కొత్త ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశం

తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సహాయం

డాక్యుమెంట్ల జారీకి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు



2లో.

## ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్ల గ్రాంట్

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి**

అమరావతి, **జనవరి 13, ఆంధ్ర ప్రగతి** 15వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్ల గ్రాంట్‌ను కేంద్రం విడుదల చేసిందని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇవి ఆఖరి విడత నిధులని ఆయన తెలిపారు. గత 19 నెలల్లో ఆరోగ్య రంగానికి 48 శాతం నిధులు తమ శాఖ వెచ్చించిందని వివరించారు.



# సార్లంకపల్లె బాధితులకు సీఎం అండ..

**ప్రతి కుటుంబానికి కొత్త ఇల్లు, తక్షణ సాయం**

కాకినాడ **జనవరి 13, ఆంధ్ర ప్రగతి**
కాకినాడ జిల్లా, సార్లంకపల్లెలో జరిగిన అగ్నిప్రమాద బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలిచారు. ఈ ఘటనపై హోంమంత్రి అనిత, ఇతర ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సోమవారం సాయంత్రం సంక్రాంతి పండుగ వేళ జరిగిన ఈ ప్రమాదంలో 38 తాటాకు ఇళ్లు పూర్తిగా దగ్ధమవడం పెను విషాదమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లు కోల్పోయిన 38 కుటుంబాలకు తక్షణ



సాయంగా ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, బాధితులకు శాశ్వత పరిష్కారంగా కొత్త ఇళ్లను మంజూరు చేయాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. కొత్త ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు వారికి అవసరమైన వసతి, ఆహారం అందించి అండగా నిలవాలని సూచించారు.

అగ్నిప్రమాదంలో కాలిపోయిన రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఇతర ముఖ్యమైన పత్రాలను తిరిగి జారీ చేసేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. బాధితులకు అందుతున్న సహాయ, పునరావాస కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో పాటు మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.

# నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు...

**(మొదటి పేజీ తరువాయి)**
గ్రామీణ క్రీడా పోటీలను సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు స్వయంగా వీక్షించారు

అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, పిల్లలతో ఫొటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. ఈ వేడుకల్లో నారా, నందమూరి కుటుంబాలకు చెందిన చిన్నారులు కూడా పాల్గొనడం విశేషం. సొంతూరులో పండుగ జరుపుకొంటూనే.. అటు కుటుంబ సభ్యులు, ఇటు సామాన్య ప్రజలతో సమయాన్ని గడుపుతూ.. సీఎం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజకీయ హడావుడికి దూరంగా, గ్రామీణ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు స్థానికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. నారావారిపల్లెకు చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒక్కో స్కూల్‌కు చెందిన పిల్లలతో సీఎం చంద్రబాబు దంపతులు వేర్వేరుగా గ్రూప్ ఫొటోలు దిగారు. ఈ క్రీడల్లో నారా, నందమూరి కుటుంబ చిన్నారులు పాల్గొనడం విశేషం. వీరిలో గెలుపొందిన వారికి ఇతర పిల్లలతో సమానంగా బహుమతులు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నారా దేవాన్ష్ పలు పోటీల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. పరదాల సంస్కృతికి పూర్తిగా భిన్నంగా, సొంతూరు నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. క్రీడా పోటీల అనంతరం ఇంటికి వెళ్లే మార్గమంతా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ముఖ్యమంత్రి స్వయంగా తమ అర్జీలు స్వీకరించడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చుట్టు పక్కల జిల్లాల నుంచి ప్రత్యేకంగా తరలివచ్చిన ప్రజలు కూడా చంద్రబాబుకు అర్జీలు అందజేశారు. సమస్యలు విన్న సీఎం చంద్రబాబు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ, ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించడం వంటి చర్యలు చంద్రబాబు ప్రజాపాలనకు నిదర్శనంగా నిలిచాయి. నారావారిపల్లెలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికంగా విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను భువనేశ్వరి, బ్రాహ్మణి పరిశీలించారు. సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ క్రీడా పోటీల్లో దేవాంశ్ పాల్గొన్నాడు. ఆయా పోటీలను సీఎం, కుటుంబసభ్యులు తిలకించారు. అనంతరం విజేతలకు చంద్రబాబు, భువనేశ్వరి బహుమతులు అందజేశారు. అంతకుముందు ప్రజల నుంచి వినతిపత్రాలను సీఎం స్వీకరించారు.

# భారత ఆవిష్కరణలకు నెట్‌ఫ్లిక్స్ చేయూత...

**కేంద్ర ప్రభుత్వంతో కీలక భాగస్వామ్యం**
**కేంద్ర ప్రభుత్వంతో చేతులు కలిపిన నెట్‌ఫ్లిక్స్**
**'నయే భారత్ కీ నయీ పెహచాన్ట పేరుతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం**
**8 భారత స్టార్టప్‌ల విజయగాథలపై యానిమేటెడ్ చిత్రాలు**
**వివిధ యూనివర్సిటీల విద్యార్థులతో చిత్రాల రూపకల్పన**
**ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఈ కార్యక్రమం**

న్యూఢిల్లీ, **జనవరి 13, ఆంధ్ర ప్రగతి**
భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ (ఌూా) కార్యాలయం, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కలిసి ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌తో కీలక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. 'ఆత్మనిర్భర భారత్ణ స్ఫూర్తికి అనుగుణంగా 'ఇన్‌స్పైరింగ్ ఇన్నోవేటర్స్ – నయే భారత్ కీ నయీ పెహచాన్ణ పేరుతో ఒక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని మంగళవారం సంయుక్తంగా ప్రారంభించాయి. కథల ద్వారా నైపుణ్యాలను, స్టార్టప్‌లను ప్రోత్సహించి దేశంలో ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం కింద, సామాజిక ప్రయోజనం లక్ష్యంగా పనిచేస్తున్న 8 భారతీయ స్టార్టప్‌లను పీఎస్‌ఏ కార్యాలయం ఎంపిక చేసింది. ఈ స్టార్టప్‌ల విజయగాథలను దేశంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, సత్యజిత్ రే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ సహా 8 ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు యానిమేటెడ్ లఘుచిత్రాలుగా రూపొందించారు.




నెట్‌ఫ్లిక్స్ ఫండ్ ఫర్ క్రియేటివ్ ఈక్విటీ సహకారంతో గ్రాఫిటీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టును అమలు చేసింది. ఈ చిత్రాలకు అవసరమైన వాయిస్‌ఓవర్‌లను, నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (చీఖీణజ) భాగస్వామ్యంతో నెట్‌ఫ్లిక్స్ నిర్వహిస్తున్న 'వాయిస్‌బాక్స్ణ స్కిల్లింగ్ ప్రోగ్రాం అభ్యర్థులు అందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన 26 మంది విద్యార్థులలో 50 శాతం మహిళలు ఉండగా, పలువురు ద్వితీయ శ్రేణి నగరాల నుంచి రావడం గమనార్హం. ఈ సందర్భంగా పీఎస్‌ఏ ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్ మాట్లాడుతూ.. "సామాజిక ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు, యువతలో నైపుణ్యాలను పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది" అని వివరించారు. సృజనాత్మకతను సమాజ సేవకు ఎలా ఉపయోగించవచ్చో ఈ కార్యక్రమం తెలియజేస్తోందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, యువ సృజనకారుల కలయికతో భారత ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఇరాన్ ఆందోళనల్లో భారీగా మరణాలు

## వేలల్లో ఉంటుందన్న వార్తలతో ఆందోళన

న్యూఢిల్లీ, **జనవరి 13, ఆంధ్ర ప్రగతి**
ఇరాన్‌లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనల్లో భారీ సంఖ్యలో మరణాలు చోటుచేసుకున్నట్లు ఆందోళన కలుగుతోంది. ఇప్పటివరకు ఆరు వందల మందికి పైగా చనిపోయినట్లు అధికారిక సమాచారం రాగా.. ఈ సంఖ్య రెండు వేల వరకు ఉండొచ్చని ఇరాన్ అధికారులు సంకేతాలిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో పౌరులతో పాటు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఓ




అంతర్జాతీయ మీడియా సంస్థతో ఇరాన్ అధికారులు వెల్లడించారు. అక్కడ పెరుగుతోన్న హింస చాలా భయపెడుతోందని ఐరాస మానవ హక్కుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో ఇరాన్‌కు చెందిన వెబ్‌సైట్ మాత్రం ఇటీవల ఆందోళనల్లో పది వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సంచలన కథనంలో పేర్కొంది. ఈ మరణాల వెనక ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపించారు. మరోవైపు ఇటీవల ఘర్షణల్లో 12 వేల మంది చనిపోయినట్లు 'ఇరాన్ ఇంటర్నేషనల్' కథనం పేర్కొంది. భద్రతా సంస్థలు, అధ్యక్ష కార్యాలయం, ప్రత్యక్ష సాక్షులు, వైద్యాధికారులు.. తదితర వర్గాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ అంచనా వేసినట్లు తెలిపింది. జనవరి 8, 9 తేదీల్లోనే ఈ మరణాలు చోటుచేసుకున్నాయని, ఓ ప్రణాళిక ప్రకారమే ఈ హింసాత్మక ఘటనలు జరిగాయని వెల్లడించింది. ఆధునిక ఇరాన్ చరిత్రలో ఈ తరహా హింస ఎన్నడూ చోటుచేసుకోలేదని పేర్కొంది. దేశవ్యాప్తంగా 31 ప్రావిన్సుల్లో 600లకుపైగా ప్రదేశాల్లో నిరసనలు కొనసాగినట్లు అమెరికా కేంద్రంగా నడిచే మానవ హక్కుల కార్యకర్తల వార్తా సంస్థ పేర్కొంది. వందలాది మంది మృతి చెందగా, 10వేలకు పైగా నిరసనకారులను అక్కడి పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపింది. అయితే, ఈ భయంకరమైన హింసాత్మక ఘటనలు ఇలాగే కొనసాగితే చాలా కష్టమని.. ఇరాన్ పౌరుల న్యాయమైన డిమాండ్లను తప్పక వినాల్సిందేనని ఐరాస మానవ హక్కుల హైకమిషన్ పేర్కొంది. మరణాలు వందల సంఖ్యలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని ఆ సంస్థ అధికార ప్రతినిధి జెరెమీ లారెన్స్ పేర్కొన్నారు. అంతేకాదు.. అరెస్టైన వారిలో అనేక మందికి మరణశిక్ష పడవచ్చనే ఆందోళన వ్యక్తం చేశారు.

# పవన్‌ను అభినందించిన ప్రధాని నరేంద్ర మోదీ

## పవన్ క్రమశిక్షణ, నిబద్ధత యువతకు ఆదర్శమని కొనియాడిన ప్రధాని

న్యూఢిల్లీ, **జనవరి 13, ఆంధ్ర ప్రగతి**
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. జపనీస్ యుద్ధ క్రీడ 'కెంజుట్సు'లో పవన్ కల్యాణ్ అధికారిక ప్రవేశం పొంది అరుదైన ఘనత సాధించడం పట్ల మోదీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రత్యేక అభినందన సందేశాన్ని పంపారు. రాజకీయాలు, సినిమా రంగాల్లో అత్యంత బిజీగా ఉంటూనే, దశాబ్దాలుగా మార్షల్ ఆర్ట్స్‌లో పవన్ చూపిస్తున్న అంకితభావం, క్రమశిక్షణ ఎంతో స్ఫూర్తిదాయకమని మోదీ కొనియాడారు.

ప్రధాని మోదీ తన సందేశంలో, "జపనీస్ మార్షల్ ఆర్ట్స్ రంగంలో మీరు సాధించిన విజయాల గురించి తెలుసుకున్నాను. కెంజుట్సులో అధికారిక ప్రవేశం ద్వారా ఘనత సాధించినందుకు నా హృదయపూర్వక అభినందనలు. ప్రజా జీవితం, సినిమా కెరీర్‌లో బిజీగా ఉంటూనే క్రమశిక్షణతో మార్షల్ ఆర్ట్స్ అభ్యసించడం ప్రశంసనీయం. మీ దశాబ్దాల సాధన యువతరానికి గొప్ప సందేశాన్ని ఇస్తుంది. వృత్తిపరమైన బాధ్యతలు కొత్త విషయాలు నేర్చుకోవడానికి అడ్డంకి కాదని మీరు నిరూపించారు" అని పేర్కొన్నారు. యుద్ధ కళలకు శారీరక బలంతో పాటు మానసిక సమతుల్యత, సహనం, స్వీయ నియంత్రణ ఎంతో అవసరమని, ఇంతటి కఠినమైన సంప్రదాయాన్ని అనుసరించడం పవన్ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. 'ఫిట్ ఇండియా' వంటి కార్యక్రమాలకు పవన్ కల్యాణ్ వంటి ప్రజా ప్రతినిధులు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు.

**ప్రధాని అభినందనలు గొప్ప గౌరవం: పవన్ కల్యాణ్**
ప్రధాని నరేంద్ర మోదీ పంపిన అభినందన సందేశం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రధానికి కృతజ్ఞతాపూర్వక లేఖను పంపించారు.

# స్కిల్ కేసులో బాబు కిక్లీన్ చిట్..!

**(మొదటి పేజీ తరువాయి)**
ఆ తర్వాత ఆయన సుమారు 53 రోజుల పాటు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. అనంతరం హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.
చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ.3,300 కోట్ల ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని, తద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.300 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని గత ప్రభుత్వం ఆరోపించింది. ఈ ఆరోపణల నేపథ్యంలోనే సీఐడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. తాజాగా కేసును మూసివేయడానికి ముందు తమ వాదనలు వినాలంటూ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కె. అజయ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్టు తోసిపుచ్చింది. సీఐడీ నివేదిక సంతృప్తికరంగా ఉందని భావించిన న్యాయస్థానం, కేసును పూర్తిగా మూసివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ కేసులో చంద్రబాబు సహా మొత్తం 37 మంది నిందితులు పూర్తిగా అభియోగాల నుంచి విముక్తి పొందారు.

## సీఎం, మంత్రి, ఐఏఎస్ అధికారిణిపై పోస్టులు...

# సజ్జనార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు

**(మొదటి పేజీ తరువాయి)**
బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఈ సిట్‌కు నేతృత్వం వహించనున్నారు. వివరాల్లోకి వెళితే, సీఎం రేవంత్ రెడ్డి ఫొటోను మార్ఫింగ్ చేసి 'తెలంగాణ పబ్లిక్ టీవీ' అనే వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసినందుకు కావలి వెంకటేశ్‌పై నారాయణపేట జిల్లాలో కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గుల్ల నరసింహ ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. మరోవైపు, ఓ మంత్రికి, మహిళా ఐఏఎస్ అధికారిణికి సంబంధించి తప్పుడు వార్తలు ప్రసారం చేశారంటూ ఎన్టీవీ, టీ న్యూస్ చానళ్లతో పాటు పలు యూట్యూబ్ చానెళ్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌పై హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరఫున ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఈ ఫిర్యాదు చేశారు. ఓ మహిళా ఐఏఎస్ అధికారిణికి, రాజకీయ నేతకు సంబంధం అంటగడుతూ, ఆమెకు 'కంఫర్ట్ పోస్టింగ్‌లు' ఇచ్చారని నిరాధార ఆరోపణలు చేశారని, ఇది సివిల్ సర్వీసెస్ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నమని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వార్తలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిని కోల్పోయిన తర్వాత జీవితంపై ఆసక్తి లేదని, ఇలాంటి వ్యక్తిత్వ హననం చేయడం చాలా బాధాకరమని అన్నారు. ఈ రెండు కీలక కేసుల దర్యాప్తును సిట్ వేగవంతం చేయనుంది.

# ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్ల గ్రాంట్

**(మొదటి పేజీ తరువాయి)**
మంగళవారం రాజధాని అమరావతిలో ఉన్నతాధికారులతో 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బ్జడెట్ వ్యయంపై మంత్రి సత్యకుమార్ సమీక్షించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. మిగిలిన నిధుల విడుదల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో తక్షణమే చర్చించాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పూర్తి స్థాయిలో కేంద్ర సాయం సాధించాలని వారికి మంత్రి స్పష్టం చేశారు. ఈ కూటమి ప్రభుత్వ హయాంలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం పెరగడంపై కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వ కృషిని ఈ సందర్భంగా కేంద్రం గుర్తించిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు పూర్తి స్థాయిలో పొందిన జాబితాలో ఆంధ్రప్రదేశ్ మూడో రాష్ట్రంగా ఉందన్నారు. దీనిపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ హర్షం వ్యక్తం చేశారు.

# 18న మేడారం తరలివస్తున్న ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**
సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంటే.. ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వమే మేడారంనకు తరలి వస్తుందన్నారు. మేడారం వచ్చే భక్తులకు త్వరితగతిన అమ్మవార్ల దర్శనం జరిగేలా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులను ఆదేశించారు సీతక్క. కనీసం మూడు రోజుల పాటు సంప్రదాయ భక్తులు మేడారంలోనే బస చేస్తారని వివరించారు. అందుకు వారికి అవసరమైన వసతులను కల్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా, తాగునీరు, శానిటేషన్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారామె. అలాగే.. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు స్పష్టం చేశారు మంత్రి. సామాన్య భక్తులు ఆర్టీసీ బస్సుల్లో
తరలివస్తారని.. ఈ మార్గంలో నడిచే బస్సుల పర్యవేక్షణ ఉండాలని ఆర్టీసీ సంస్థ ఉన్నతాధికారులకు సూచించారు. సమ్మక్క సారలమ్మ మహా మేడారం జాతరను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే అన్ని చర్యలు పూర్తి చేశామని మంత్రి సీతక్క వివరించారు. మేడారం జాతర అధికారిక వెబ్‌సైట్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. అలాగే.. మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆమె వివరించారు.

# పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్

**(మొదటి పేజీ తరువాయి)**
ఈ అంశంపై కేంద్రం ప్రభుత్వం తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. క్విక్ కామర్స్ ప్లాట్ ఫామ్‌లైన బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సంస్థలకు '10 నిమిషాల డెలివరీ' విధానం తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయ.. బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ సహా ఇతర క్విక్ కామర్స్ ప్రతినిధులతో సమావేశమై డెలివరీ భాగస్వాముల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చర్చించారు. కేంద్రం ఆదేశాల మేరకు బ్లింకిట్ వంటి ఈ–కామర్స్ ఫాట్ ఫామ్‌లు 10 నిమిషాల డెలివరీ క్లెయిమ్‌లను తొలగించినట్లు సమాచారం. ఇతర కంపెనీలు తమ బ్రాండ్ ప్రకటనలు, సోషల్ మీడియా ఎ÷–లాట్ ఫామ్‌ల నుంచి ఈ డెలివరీ ప్రకటన తొలగిస్తామని ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. డెలివరీ ఏజెంట్లు ఇటీవల చేస్తున్న ఆందోళన దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం గిగ్ వర్కర్లకు ఊరట కలుగినట్టు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# మీడియాపై సిట్ వేశారు సరే...
# మీ నేతల స్కాంలపై ఎందుకు వేయలేదు?: కేటీఆర్

తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాలనాపరమైన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే ప్రభుత్వం తరచూ కమిషన్‌లు, ప్రత్యేక దర్యాప్తు బృందాల (సిట్) పేరుతో 'అటెన్షన్ డైవర్షన్ డ్రామాలు' ఆడుతోందని ఆయన ధ్వజమెత్తారు. ఒక మంత్రికి సంబంధించిన వార్తను ఉటంకించినందుకు మీడియా సంస్థలపై సిట్ వేయడాన్ని తప్పుబట్టిన కేటీఆర్, సొంత పార్టీ నేతలు చేసిన తీవ్రమైన ఆరోపణలపై మాత్రం ఎందుకు విచారణ జరపడం లేదని సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగాయని చెబుతున్న పలు ఘటనలను కేటీఆర్ తన ప్రకటనలో ఏకరవు పెట్టారు. "ఒక మంత్రి పీఏ, రేవంత్ సహచరుడు కలిసి పారిశ్రామికవేత్త తలకు తుపాకి పెట్టి రూ.300 కోట్లు డిమాండ్ చేస్తే దానిపై సిట్ లేదు. ములుగు జిల్లాలో మంత్రి పీఏ ఇసుక దందాలో కోట్లు దండుకుంటే చర్యలు లేవు. రెవెన్యూ మంత్రి కుమారుడు వందల కోట్ల భూకబ్జాకు పాల్పడితే, కేసు పెట్టిన పోలీస్ అధికారి బదిలీ అయ్యారు కానీ, కబ్జాపై విచారణ లేదు" అని కేటీఆర్ ఆరోపించారు.
అంతేకాకుండా, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఓ కాంట్రాక్టర్‌ను రూ.8 కోట్ల కోసం బెదిరించారని, కస్తూర్బా గాంధీ పాఠశాలల బంకర్ బెడ్స్ కొనుగోలులో రూ.100 కోట్ల కుంభకోణం జరిగిందని, లిక్కర్ హోలోగ్రామ్ టెండర్ వివాదం, చీప్ లిక్కర్ కంపెనీలకు అక్రమ అనుమతులు వంటి అనేక స్కామ్‌లపై ప్రభుత్వం ఎందుకు సిట్ వేయలేదని ఆయన నిలదీశారు. యూనివర్సిటీ భూముల అమ్మకంలో భారీ మోసం జరిగిందని సుప్రీంకోర్టు కమిటీయే తేల్చినా విచారణ జరపకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. "అధికార పక్షానికి సన్నిహితంగా ఉండే ఓ టీవీ ఛానెల్ వేసిన వార్తను కేవలం ఉటంకించినందుకు అనేక ఛానెళ్లపై, డిజిటల్ మీడియాపై సిట్ ఏర్పాటు చేశారు. అసలు వార్త వేసిన వారిని వదిలేసి, ఈ కొత్త డ్రామా ఎవరిని కాపాడటానికి? ఎవరిని వేటాడటానికి?" అని కేటీఆర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రశ్నించే మీడియా గొంతుకలపై వేధింపులు ఆపకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# జిల్లా స్థూల దేశీయోత్పత్తి వృద్ధే లక్ష్యంగా సమగ్ర ప్రణాళికలు.

## స్వర్ణాంధ్ర@2047 విజన్ ప్లాన్ యూనిట్ల ద్వారా అభివృద్ధికి బలమైన అడుగులు.

### జిల్లా విజన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 13:**
జిల్లా స్థూల దేశీయోత్పత్తి (డీడీపీ) పెంపును లక్ష్యంగా చేసుకుని స్వర్ణాంధ్రఏ2047 విజన్ ప్లాన్ యూనిట్ల ద్వారా సమగ్రంగా చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని స్వర్ణాంధ్రఏ2047 జిల్లా విజన్ ప్లాన్ యూనిట్‌లో స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి, పి--4 (ప్రభుత్వ--ప్రైవేటు--ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమం, జిల్లా ప్రగతి సూచికలపై జిల్లా కలెక్టర్ విజన్ ప్లాన్ యూనిట్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఓ ఓబులేసు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో కలెక్టరేట్లో జిల్లా విజన్ ప్లాన్ యూనిట్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, 7 నియోజకవర్గాల పరిధిలో కూడా ప్రత్యేక విజన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా యూనిట్లలో విధులు నిర్వహించేందుకు యంగ్ ప్రొఫెషనల్స్ (యువ నిపుణులు) ను నియమించామని, వీరంతా వ్యవసాయ



అనుబంధ రంగాలు, పరిశ్రమలు, సేవారంగం అభివృద్ధిపై దృష్టి సారిస్తూ మండలాల స్థాయిలో ప్రగతికి తోడ్పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం ప్రతి విభాగంలో కనీసం 15 శాతం పురోగతి సాధించాల్సి ఉందని, అందుకు అనుగుణంగా ఉత్తమ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో తలసరి ఆదాయం అధికంగా (రూ.3 లక్షలకు పైగా) ఉన్న మండలంగా మహానంది ఉండగా, తక్కువ తలసరి ఆదాయం (రూ.లక్ష వరకు) ఉన్న మండలాలుగా నందికొట్కూరు, పగిడ్యాల ఉన్నాయని వివరించారు. అన్ని మండలాల్లో సమానమైన తలసరి ఆదాయం సాధించడంతో పాటు, రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెరిగేలా విజన్ ప్లాన్ యూనిట్లు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ అమలు చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. అదేవిధంగా పి--4 (ప్రభుత్వ--ప్రైవేటు--ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 4,585 మంది మార్గదర్శులుగా నమోదు కాగా, 36,767 బంగారు కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న వారు పొందుతున్న ప్రయోజనాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రగతి సూచికల విషయంలో ఎలాంటి అలసత్వం వహించకుండా, కీ పర్ఫామెన్స్ ఇండికేటర్లను ఎప్పటికప్పుడు నమోదు చేసి నవీకరించేలా చర్యలు తీసుకోవాలని విజన్ ప్లాన్ యూనిట్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# దివ్యాంగులకు సంక్రాంతి సరుకుల పంపిణీ.

## అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జన్మదినోత్సవం.

### భవనాసి నాగ మహేష్ సౌజన్యంతో సేవా కార్యక్రమం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 13:**
నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ లయన్స్ క్లబ్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జన్మదినోత్సవం సందర్భంగా, లయన్స్ క్లబ్ యువజన విభాగం ఉపాధ్యక్షుడు భవనాశి నాగ హితేష్ పుట్టినరోజు పురస్కరించుకుని, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు, భవనాశి నాగ మహేష్ సౌజన్యంతో, స్థానిక నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన సేవా కార్యక్రమంలో 16 మంది దివ్యాంగ కుటుంబాలకు సంక్రాంతి పండుగ కోసం ఆహార సరకుల కిట్లు అందజేశారు. ముందుగా మెల్విన్ జోన్స్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు, రాష్ట్ర ఐ.ఎమ్.ఎ. మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ స్ఫూర్తి తో నంద్యాల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామన్నారు. భవనాసి నాగ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా లయన్స్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జన్మదినోత్సవం రోజు దివ్యాంగులకు సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ల ప్రాంతీయ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ నిజాముద్దీన్,జిల్లా చైర్మన్ కసెట్టి చంద్రశేఖర్, కోశాధికారి అమిదేల జనార్ధన్, సభ్యులు భవనాసి సాయి శ్రీ హిత్, రామయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలి.

## కేసీ కెనాల్, ఎల్ఎల్‌సీ, ఆర్‌డీఎస్ ప్రాజెక్టుల ఆయకట్టులకు బరోసా కల్పించాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 13:**
గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టి కేసీ కెనాల్, తుంగభద్ర దిగువ కాలువ (ఎల్ఎల్‌సీ), ఆర్‌డీఎస్ (తెలంగాణ) ఆయకట్లను పరిరక్షించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామి రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని కోరారు. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను వివరిస్తూ వ్రాసిన ఉత్తరాన్ని ముఖ్యమంత్రి గారికి పంపించినట్టుగా బొజ్జా ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.
ఈ సందర్భంగా మంగళవారం నంద్యాల సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..
దేశంలోనే అతి పురాతన సాగునీటి వ్యవస్థగా, ప్రపంచ వారసత్వ సాగునీటి నిర్మాణంగా గుర్తింపు పొందిన కర్నూలు -- కడప కెనాల్ (కేసీ కెనాల్) ద్వారా 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిచాల్సి ఉందని తెలిపారు. అబశ్రీశ్రీ అలాగే ఎల్ఎల్‌సీ, ఆర్‌డీఎస్ ప్రాజెక్టులు రాయలసీమ పశ్చిమ కర్నూలు ప్రాంతం మరియు తెలంగాణలోని కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు, త్రాగునీటికి ప్రధాన ఆధారాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న కర్నూలు నగరం, పశ్చిమ ప్రాంత లక్షలాది ప్రజలకు ఈ గుండ్రేవుల నిర్మాణం ద్వారా శాశ్వతంగా త్రాగునీటి సమస్యను నిర్మూలించవచ్చని లేఖలో పేర్కొన్నారు.
తుంగభద్ర రిజర్వాయర్‌లో తీవ్రమైన పూడిక కారణంగా నిల్వ సామర్థ్యం తగ్గిపోవడం, వాతావరణ మార్పుల ప్రభావంతో వర్షాల స్వరూపం మారడం, తగిన స్థాయిలో నీరు నిలువ చేసుకునే రిజర్వాయర్ వసతులు లేని కారణంగా రైతులకు సాగునీటి భరోసా లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. సాగునీటి సలహా మండలి సమావేశాల్లో నీటి విడుదల



ప్రారంభ తేదీ మాత్రమే చెబుతూ, ఎంతకాలం నీరు అందుతుందో స్పష్టత ఇవ్వలేని పరిస్థితి రైతులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని తెలిపారు.
రాయలసీమ సాగునీటి సాధన సమితి చేసిన కృషితో శాశ్వత పరిష్కారంగా 20 టీఎంసీల సామర్థ్యంతో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే డిపిఆర్ కు అనుమతులు సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర విభజన అనంతరం గుండ్రేవుల రిజర్వాయర్ సాధన కోసం సమితి అనేక కార్యక్రమాలు నిర్వహించిందని, ఈ కార్యక్రమాల పరంపరలో భాగంగా వేలాదిమంది ప్రజలతో 2018లో కర్నూలు నుంచి గుండ్రేవుల వరకు రెండు రోజుల పాదయాత్ర నిర్వహించిన తదనంతరం, ఇక్కడి ప్రజల ఆకాంక్షలను గుర్తించి తమరు ఈ ప్రాజెక్టుకు పాలనపరమైన అనుమతిని ఇచ్చి శంకుస్థాపన కార్యక్రమం 2019 లో చేపట్టిన విషయాన్ని కూడా ఆయన లేఖలో చంద్రబాబునాయుడి కి గుర్తు చేశారు. 2024 ఎన్నికల సందర్భంగా గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి ప్రజల సాగు, త్రాగునీటి సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారనీ కానీ ఇప్పటివరకు ఈ రిజర్వాయర్ నిర్మాణంలో పురోగతి లేకపోవడం బాధాకరమన్నారు.
తుంగభద్ర, కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల ప్రయోజనార్థం సమర్థంగా వినియోగించాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు ప్రస్తావిస్తున్న ప్రస్తుత సందర్భాన్ని స్వాగతిస్తూ, గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని అత్యున్నత ప్రాధాన్యతతో చేపట్టి, అంతర్రాష్ట్ర సమన్వయంతో, తక్షణ అమలు దిశగా అవసరమైన నిధుల విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
ఈ ప్రాజెక్టు అమలుతో రాయలసీమ, తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలకు చెందిన లక్షలాది ప్రజలకు దీర్ఘకాలిక జల భద్రత, సాగు స్థిరత్వం, సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, సౌదాగర్ ఖాసీం మియా, పట్నం రాముడు, కొమ్మా శ్రీహరి పాల్గొన్నారు.

# వ్యవసాయ భూముల విభజన పత్రాలపై సరళమైన స్టాంప్ డ్యూటీ విధానం.

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 13:**
పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూముల విభజనకు సంబంధించి ప్రజలకు మరింత సులభమైన, పారదర్శకమైన విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఆధారంగా, విల్ లేకుండా వారసత్వంగా లభించిన పూర్వీకుల వ్యవసాయ భూముల విభజన పత్రాలపై స్థిరమైన స్టాంప్ డ్యూటీని నిర్ణయించినట్లు కలెక్టర్ వివరించారు. ఈ నూతన నిబంధనల ప్రకారం, విభజనకు లోబడి ఉన్న భూమి మొత్తం మార్కెట్ విలువ రూ.10 లక్షల వరకు ఉంటే కేవలం రూ.100/- స్టాంప్ డ్యూటీ మాత్రమే వసూలు చేయబడుతుందన్నారు. భూమి మొత్తం మార్కెట్ విలువ రూ.10 లక్షలకు మించి ఉంటే రూ.1,000/- స్థిర స్టాంప్ డ్యూటీగా నిర్ణయించబడిందన్నారు. ఇప్పటి వరకు కుటుంబ వారసత్వ భూముల విభజనలో నమోదు లేకుండానే మ్యూటేషన్‌లు జరగడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడమే కాకుండా, భవిష్యత్‌లో వివాదాలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడానికే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా, విభజన పత్రాలపై స్టాంప్ డ్యూటీ వసూలుకు సంబంధించి గతంలో జారీ చేసిన సర్క్యులర్ సూచనలను ప్రభుత్వం రద్దు చేసిందని, ఇకపై ఒకే విధమైన ఏకరీతి విధానం అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నూతన నిర్ణయంతో ప్రజలు తప్పనిసరిగా విభజన పత్రాలను రిజిస్ట్రేషన్ చేయించుకునేలా ప్రోత్సాహం లభిస్తుందని, చట్టబద్ధమైన హక్కులు భద్రపడటంతో పాటు భవిష్యత్ తగాదాలకు చెక్ పడుతుందని కలెక్టర్ తెలిపారు.

# ఈ నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో సంతోషాలను నింపాలి..

### నంద్యాల జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జనవరి 13:**
నంద్యాల జిల్లా పోలీస్ సిబ్బందికి మరియు ప్రజలకు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసినారు. ఈ సంక్రాంతి జిల్లా ప్రజలందరికీ భోగభాగ్యాలను, సుఖసంతోషాలను, అందించాలని, సంక్రాంతి పండుగను తెలుగు సంస్కృతి సాంప్రదాయాలతో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పండుగ సందర్భంగా రోడ్లపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది కావున ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మోటార్ సైకిల్ పై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మరియు శాంతిభద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# గోస్పాడు విద్య శాఖ అధికారి కార్యాలయ భవన నిర్మాణ పనులను ప్రారంభించిన ఎన్ ఎండి. ఫిరోజ్.





**ఆంధ్ర ప్రగతి గోస్పాడు జనవరి 13:**నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండల కేంద్రంలో 7 సెంట్ల స్థలంలో 40 లక్షల రూపాయల నిధులతో మండల విద్య శాఖ అధికారి కార్యాలయ భవన నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి. ఫిరోజ్ హాజరై టెంకాయ కొట్టి తన చేతులా మీదుగా పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి. ఫిరోజ్ మాట్లాడుతూ విద్యా పరిపాలనను మరింత సులభతరం చేస్తూ ఈ నూతన భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. మండల స్థాయిలో విద్యా వ్యవస్థకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర మంత్రి ఎన్ ఎండి. ఫరుక్ మరియు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఫిరోజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు గ్రామ సర్పంచ్ ప్రమిళ, గోస్పాడు మండల టీడీపీ నాయకులు విశ్వనాథ్ రెడ్డి, యాళ్ళురు వెంకట రెడ్డి,వీర సింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హుస్సేని,మనోజ్,మాజీ ఎంపీటీసి హుస్సేని, శ్రీనివాస్ యాదవ్,జిల్లెల సదాశివారెడ్డి, మాజీ కౌన్సిలర్ మిద్దె హుస్సేని,గోస్పాడు మండల ఎమ్మార్వో, ఎంపీడీఓ, ఎంఈవో, ఉర్దూ డైరెక్టర్ హుస్మొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అధర్మంపై ధర్మం గెలిచింది.!

## చంద్రబాబు నాయుడుపై స్కిల్ డెవలప్‌మెంట్ కేసు కొట్టివేతపై

### హర్షం వ్యక్తం చేసిన ఎన్ఎండి ఫిరోజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 13:**
నంద్యాల: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై గత ప్రభుత్వం అక్రమంగా బనాయించిన 'స్కిల్ డెవలప్‌మెంట్ణ కేసును విజయవాడ ఏసీబీ (ఏసీబీ) కోర్టు కొట్టివేయడం పట్ల నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన




మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే గత వైకాపా ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉంచిందని గుర్తు చేశారు. ఎటువంటి ఆధారాలు లేకుండా, కేవలం రాజకీయ ఉనికి కోసం అల్లిన ఈ అబద్ధపు కేసు చివరకు నీటి బుడగలా పేలిపోయిందని అన్నారు. సీఐడీ రిపోర్టు ఆధారంగా ఈ కేసులో 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ణ జరిగినట్లు పరిగణించి, చంద్రబాబు నాయుడు సహా 37 మందిపై ఉన్న విచారణను ఏసీబీ కోర్టు క్లోజ్ చేసిందని తెలిపారు. చట్టం ముందు ఎవరైనా సమానమే అని, చంద్రబాబు నాయుడు నిజాయితీ ఈరోజు మరోసారి నిరూపితమైందని ఫిరోజ్ పేర్కొన్నారు. ఈ తీర్పు వెలువడడానికి ముందే, కేసును అడ్డుకోవాలని ప్రయత్నించిన అప్పటి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అజయ్ రెడ్డి పిటిషన్‌ను కోర్టు తిరస్కరించడాన్ని ఆయన స్వాగతించారు. చివరగా, సత్యమే జయిస్తుందని (సత్యమేవ జయతే) ఈ తీర్పు ద్వారా స్పష్టమైందని, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో

# కొత్త వెలుగులు నింపాలి.

**38వ వార్డు టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 13:**సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు, ఆనందం నింపాలని 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు ఆకాంక్షించారు,ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గ టీడీపీ నాయకులకు 38వ వార్డు ప్రజలందరికీ వార్డు ప్రజాప్రతినిధులకు,అధికారులకు,పాత్రికయ మిత్రులకుసంక్రాంతిశుభాకాంక్షలు,తెలిపారు,గ్రామాలలో రైతులు ఏడాదంతా కష్టపడి పండించిన పంటలు సంక్రాంతికి ఇంటికి వచ్చి ప్రతి ఇల్లుధాన్యపురాశులతోకళకళలాడుతుంటాయని, ఇంటి ముంగిళ్ళలో ముత్యాల ముగ్గులు, గుమ్మడి పూల గొబ్బెమ్మలు, గడప గడపకు పసుపు రాసి కుంకుమతో అలంకారాలు, మామిడి తోరణాలు, కొత్త అల్లుళ్లు,కొత్త కోడళ్ళు, బంధు మిత్రులకు స్వాగతాలు, భోగిమంటల భగ భగలు, చెడును దహనం చేసి, మంచిని కోరుకొనే పండుగ భోగ భాగ్యాల పండుగ సంక్రాంతి పండుగ నూతన సంవత్సరంలో మొదటి పండుగ అని హిందువులకు అతి ముఖ్యమైన పండుగ అని ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## భూమి పూజకు విచ్చేసిన ఎన్ఎండి ఫిరోజ్ కు వినతిపత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు.



**ఆంధ్ర ప్రగతి గోస్పాడు జనవరి 13:**గోస్పాడు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజల సమస్యల నిమిత్తం గోస్పాడు మండలంలోని గ్రామాల ప్రజలు మహిళలు పిల్లలు పురుషులు వస్తుంటారు. ఇక్కడికి వచ్చేవారికి వ్యక్తిగత అవసరాల నిమిత్తం పబ్లిక్ టాయిలెట్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనికి సంబంధించి సిపిఐ పార్టీ పోరాట ఫలితంగా గత ప్రభుత్వం స్థానిక ప్రభుత్వ కార్యాలయాల వద్ద పబ్లిక్ టాయిలెట్లకు గ్రామంలో తీర్మానం చేసి భూమిని కేటాయించడం జరిగింది. కానీ ప్రభుత్వం మారిన తర్వాత అదే స్థలాన్ని ఎంఈఓ కార్యాలయానికి కేటాయించడం ఎంతవరకు సమంజసం అని సిపిఐ పార్టీగా ఎన్ ఎమ్ డి ఫిరోజ్ ని అడగడం జరిగింది. ఈ సమస్యకు పరిష్కారం చూపకపోతే సిపిఐ పార్టీ గోస్పాడు మండల సమితి ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కార్యదర్శి షేక్ జిలాని భాష మండల సహాయ కార్యదర్శులు షేక్ మౌలా నక్క నాగరాజు, ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు డి గోకారి తదితరులు పాల్గొన్నారు.

## కంది పంటరైతులకు క్వింటాలుకి పదివేల రూపాయలు కనీసం మద్దతు ధర తక్షణమే కల్పించాలి

**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏపీ రైతు సంఘం డిమాండ్**




**కర్నూలు జనవరి 13, ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్,రైతుసంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున కర్నూలు మార్కెట్ యార్డ్ నందు కందులను పరిశీలించి ఒక క్వింటాకు కనీసం మద్దతు ధర 10 వేల రూపాయల ప్రకారం ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథంగారు మాట్లాడుతూమార్కెట్ యార్డులో కందులను పరిశీలించి మద్దతు ధర కింటాకు 10000 రూపాయలు కనీస మద్దతు ధర రైతులకు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగనాథం డిమాండ్ చేశారు ప్రభుత్వం క్వింటాకు 8000 ప్రకారం కొనుగోలు చేయాలని ప్రకటించిన కూడా మార్కెట్లో 6,500 నుంచి 7000 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఇది చాలా దారుణమైన విషయం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి . రైతుల కందులను క్వింటాలుకు 10 వేల రూపాయలకు చొప్పున కొనుగోలు చేయాలని కోరారు. ఖరీఫ్ సీజన్లో నష్టపైన రైతులను ఆదుకోవాలని అలాగే రైతులు. ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాల వల్ల రైతులు పంటలు తీవ్రంగా నష్టపోయి అప్పుల్లో కూరుకుపోయారని కాబట్టి బ్యాంకుల్లో రైతులను తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి వైపు ప్రదర్శిస్తున్న కూటమి ప్రభుత్వంపై రైతులు తిరగబడక ముందే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో . సిపిఐ ఓర్వకల్ మండల కార్యదర్శి రమేష్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు, రైతులు వాసు. శీను రాజు, వెంకటేష్, పాల్గొన్నారు

# వ్యవసాయ సేవలు రైతుల ప్రగతికి దోహదపడాలి.

**సామూహిక ఎలుకల నివారణతో దిగుబడులు పెంచాలి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 13:**

వ్యవసాయ శాఖ అధికారులు రైతుల సేవలో నిబద్ధతతో పనిచేసి వారిని ప్రగతి పథంలో ముందుకు నడిపించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సూచించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతుల సేవలో వ్యవసాయ అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. డైరీలో పొందుపరిచిన క్వాలిటీ కంట్రోల్ నిబంధనల ప్రకారం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎలుకల నివారణకు సంబంధించిన పాంప్లెట్లు, పోస్టర్లను విడుదల చేశారు. పంట విత్తనం నుంచి కోత వరకు ఎలుకల వల్ల నష్టం జరుగుతున్నందున రైతులు సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో పాల్గొని మెరుగైన దిగుబడులు, అధిక లాభాలు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారులు మరియు ఏపీ వ్యవసాయ అధికారుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలకు వచ్చే వివిధ అనారోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమం.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జనవరి 13:**

నంద్యాల జిల్లాలోని మహిళా కానిస్టేబుల్ ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసుకోకూడదనే ఉద్దేశంతో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఉత్తర్వుల మేరకు మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం ఆధ్వర్యంలో నేడు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు మహిళలకు వచ్చే వివిధ రకాల అనారోగ్య సమస్యలపై నంద్యాల పట్టణంలోని డాక్టర్ నర్మదా, డాక్టర్ మాధవి,డాక్టర్ వసుధ రాణి మరియు డాక్టర్ లక్ష్మీ సౌజన్య డాక్టర్లచే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ల నంద్యాల జిల్లాలో పనిచేయుచున్న మహిళా కానిస్టేబుళ్లు మరియు మహిళ ఏఎస్ఐలు మరియు మహిళా హెడ్ కానిస్టేబుల్ లకు సర్వైకల్ క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ సర్వేకల్ క్యాన్సర్ రాకుండా ముందస్తుగా గుర్తించడం కష్టం కావున ప్రతి ఒక్క మహిళ, ప్రతి ఒక్క బాలికలకు వ్యాక్సినేషన్ చేయడం వల్ల సర్వేకల్ క్యాన్సర్ రాకుండా మహిళలు ముందస్తుగానే వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుకోగలరని తెలియజేశారు. వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ఎటువంటి దుష్ప్రభావము ఉండదని వారికి అవగాహన కల్పిస్తూ లైఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు హాస్పిటల్ డాక్టర్ అయినటువంటి లక్ష్మీ సౌజన్య కూడా గర్భాశయ ముఖద్వారం పై వచ్చే క్యాన్సర్ వల్ల గుర్తించకపోతే అది మరణానికి కూడా దారి తీయవచ్చునని కానిస్టేబుల్ లకు వివరించడం జరిగింది. మీకు అవగాహన కల్పిస్తే సమాజంలో ప్రతి మహిళ కూడా మీ ద్వారా కూడా అవగాహన కల్పించగలమని మంగళవారం నాడు నంద్యాల జిల్లా ఎస్పీ మరియు అడిషనల్ ఎస్పీ మరియు మహిళా పోలీస్ స్టేషన్ సిఐ జయరాం ఈ అవేర్నెస్ ప్రోగ్రాం నకు సహకరించి నందున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నరు.పై సమాచారాన్ని నంద్యాల మహిళా పోలీసు సిబ్బంది (శక్తి టీం )ద్వారా వివిధ పాఠశాలలు కళాశాలలో విద్యార్థినులకు మరియు మహిళలకు అవగాహన కల్పించడం జరుగుతుందని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం తెలిపారు.

# ఒంటరిగా రమ్మంది..

# ఏదో అనుకుంటే ఇంకేదో అయ్యింది..!

**ఆంధ్ర ప్రగతి గడివేముల జనవరి 13:**

ఇన్స్టాగ్రామ్ పరిచయం ఓ యువకుడి హత్యకు దారి తీసింది. ఇన్స్టా ద్వారా పరిచయం అయిన యువకుడు యువతిని మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేయడంతో.. వేధింపులు భరించలేని యువతి స్నేహితులతో కలసి యువకుడిని చంపి కాల్వలో పడేసిన ఘటన ఉమ్మడి కర్నూలు జిల్లాలో కలకలం రేపింది. హత్యకు పాల్పడిన యువతి స్నేహితుడైన మణికంఠ అనే యువకుడిని అరెస్టు చేయగా.. మైనర్లు అయిన యువతి, మరో ఇద్దరి జువైనల్ హోంకు తరలించారు. ముద్దాయిల నుంచి నేరానికి ఉపయోగించిన ఆటో, ఒక సెల్ఫోన్తో పాటు చనిపోయిన వ్యక్తి బైక్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకి వెళ్తే.. నంద్యాల జిల్లా గడివేముల గ్రామానికి చెందిన వినోద్ అనే యువకుడు మెడికల్ ల్యాబ్ టెక్నిషన్ చదువుతున్నాడు. అతనికి నంద్యాలలో నివాసం ఉండే ఓ మైనర్ యువతితో ఇన్స్టాలో పరిచయం ఏర్పడింది. ఇద్దరి రోజు ఇన్ స్టాగ్రాంలో చాటింగ్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో మృతుడు వినోద్ నీ కులం నా కులం ఒకటే ఇద్దరం కలుస్తాం అంటు వేధించడం మొదలు పెట్టాడు.ఇలా రోజు మానసికంగా, శారీరకంగా వేధించడంతో భరించలేని యువతి అమె స్నేహితులకి విషయం తెలిపింది. యువతి స్నేహితుడైన మణికంఠ మరో ఇద్దరు




మైనర్లు.. వినోద్ను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నారు. ముందే వేసుకున్న పథకం ప్రకారం.. వినోద్ను గడివేముల శివారులోని రమ్మని పిలిచారు. ముందే అనుకున్న ప్రకారం వినోద్ను ఆటోలో ఎక్కించుకునిపోయి అందరూ కలిసి బలంగా కొట్టారు. దీంతో కుప్పకూలిపోయి.. పడిపోయిన వినోద్ చనిపోయాడని నిర్ధారించుకుని సమీపంలోని కాల్వలో పడేశారు. అ తర్వాత ఎవరికి వారు వెళ్ళిపోయారు.మృతుడు తండ్రి రాజు కొడుకు కనిపించకపోవడంతో గత సంవత్సరం ఆగష్టు 31న కొడుకు కనిపించడం లేదని గడివేముల పోలీసులకు ఫిర్యాదు చేశారు. వినోద్ ఆచూకీ కోసం ఎంత గాలించినా లభించలేదు. వినోద్ కాల్ లిస్ట్ అధారంగా యువతిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో విస్తుగొలిపే నిజాలు బయటపడ్డాయి. ముద్దాయిలు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు గాలించగా.. పాణ్యం శివారులోని గాలేరునగరి కాల్వలో మృతుడు వినోద్ బైక్ లభించింది. వినోద్ మృతదేహం కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. యువతీ యువకులు అనుమానిత వ్యక్తులతో ఫేస్బుక్ ఇన్స్టాలో పరిచయాలు చేసుకోవడం సరైంది కాదని, సోషల్ మీడియా ద్వారా పరిచయం అయ్యే వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## శ్రీ సర్వ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు.

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జనవరి 13:**

మండల పరిధిలోని నల్లమల అడవిలో గల శ్రీ లక్ష్మీ సర్వ నరసింహ స్వామి ఆలయాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా దర్శించి స్వామివారికి పూజలు నిర్వహించారు.,ఆలయ ఈవో జయ చంద్రారెడ్డి రేచర్ల నాగేంద్ర దంపతులు మరియు మహేష్,చిన్న, మధు తదితరుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు నంద్యాల జిల్లా కలెక్టర్ కి పూర్ణకుంభంతో వేదమంత్రాల మధ్య ఘన స్వాగతం పలికారు. సర్వ నరసింహ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ ని ఆలయం తరఫున పట్టు వస్త్రాలతో సన్మానించి వేద పండితుల ఆశీర్వాదం అందించారు. సర్వ నరసింహస్వామి ఆలయ దర్శనానికి వచ్చిన జిల్లా కలెక్టర్ గారికి టిడిపి యువ నాయకుడు రేచర్ల నాగేంద్ర ఆలయ అభివృద్ధి గురించి వినతి పత్రం



అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయని ఆలయ ప్రహరీ ధ్వజస్తంభం తదితర ప్రధానమైనటువంటి వసతులు లేక కొన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నోచుకోవడం లేదని అన్నారు. ప్రతి ఏటా సంక్రాంతికి పారువేట ఉత్సవం నిర్వహించే వారమని పారువేట గొర్రెను సైతం వదిలి విజేతను ప్రకటించేవారమని స్వామివారికి కల్యాణాలు స్వాతి నక్షత్ర వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించే వారమని తెలియజేశారు. ఆగిపోయిన అభివృద్ధి పనులు తిరిగి ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ద్వారా అందజేశారు ఈ సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ అటవీశాఖ అధికారులతో మాట్లాడి ఆలయ అభివృద్ధి పనులను కొనసాగించేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రముఖులు పాల్గొన్నారు.

## బీసీ భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయింపుకు హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్

- వై. నాగేశ్వరరావు డీసీఎంఎస్ చైర్మన్ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 13:**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ నాయకులు వై నాగేశ్వరరావు యాదవ్ రాంబాబు గౌరీదేవి ప్రసాద్ పృధ్వి పిజి వెంకటేష్ బాలచంద్రుడు, గోవిందు నాయుడు ఉప్పర శివన్న, విష్ణు రాజేష్ మొదలైన నాయకులు ఈరోజు నంద్యాల జిల్లా కలెక్టర్ ని కలిసి బీసీల సమస్యపై, డిమాండ్స్ పై కలెక్టర్ తో చర్చించడం జరిగింది. బీసీల సమస్యలను పరిష్కరించుటకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మరియు తన పరిధిలో లేని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి జిల్లాకు బీసీ భవన నిర్మాణం చేపట్టుటకు దేశాలు జారీ చేయడం జరిగిందని త్వరలోనే బీసీ భవనం నిర్మాణము చేపడతామని హామీ ఇచ్చారు. డోన్ నియోజకవర్గం లోని వాల్మీకి గుహలను అభివృద్ధి చేయాలని, జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలో ఉన్న సమస్యలను ఇబ్బందులను తెలియజేసి వాటి పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని, అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ ఈ సందర్భంగా తెలపడం జరిగింది. దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలియజేశారు.

## మన గ్రోమోర్ ఆధ్వర్యంలో గోవిందపల్లిలో సంక్రాంతి ముగ్గులు మరియు ఆటల పోటీలు.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జనవరి 13:** మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా అక్క చెల్లెమ్మలకు ముగ్గుల పోటీలు అన్నదాతలకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు శిరివెళ్ల మన గ్రోమోర్ సెంటర్ మేనేజర్ మహేశ్వరా రెడ్డి పేర్కొన్నారు. తెలుగు ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు కలలు ఉట్టిపడేలా నిర్వహించే సంక్రాంతి పండుగ సందర్భంగా మన గ్రోమోర్ (కోరమండల్) సంస్థ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని అక్క చెల్లెమ్మలు అన్నదాతలకు వేరువేరుగా నిర్వహించే పోటీలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ మహేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. మహిళల్లో పోటీ తత్వాన్ని నెలకొల్పడం రైతులలో వ్యవసాయాన్ని పండగ చేయడం మన గ్రోమోర్ లక్ష్యమని అన్నారు.

## గోస్పాడు గ్రామంలో మస్జీద్ ఏ షేహనాజ్ నిర్మాణ స్థలాన్ని సందర్శించిన ఫిరోజ్.



**ఆంధ్ర ప్రగతి గోస్పాడు జనవరి 13:**నంద్యాల నియోజకవర్గం గోస్పాడు గ్రామంలో రాష్ట్ర మంత్రి ఫరూక్ సతీమణి, ఎన్ ఎండి. ఫిరోజ్ మాతృమూర్తి స్వర్గీయ శ్రీమతి షేహనాజ్ జ్ఞాపకార్థం నిర్మాణంలో ఉన్న మస్జీద్ నిర్మాణం త్వరలో పూర్తి కానున్న నేపథ్యంలో, ఆ మస్జీద్ ప్రదేశాన్ని ఎన్ ఎండి. ఫిరోజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ ఎండి. ఫిరోజ్ మస్జీద్ కమిటీ సభ్యులతో నిర్మాణ పనుల వివరాలు తెలుసుకొని, రాబోయే పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో పెట్టుకొని పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేయాలని కోరారు.



## ముస్లిం హక్కుల పోరాట సమితి మహానంది మండల అధ్యక్షుడిగా అబ్దుల్లా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 13:**
ముస్లిం హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కరాటి మా భాష ఆధ్వర్యంలో మహానంది మండల అధ్యక్షుడిగా అబ్దుల్లా ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కరాటి మా భాష మాట్లాడుతూ ముస్లిం లకు ఏసమస్య వచ్చినా ముందుండి పోరాడి వాళ్లకు అండగా నిలబడే ముస్లిం హక్కుల పోరాట సమితి ఒక్క ముఖ్యదేయమన్నారు.

## సంక్రాంతి వేళ ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలపై కఠిన చర్యలు.

### నంద్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శివారెడ్డి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 13:**
సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టిందని జిల్లా రవాణా శాఖ అధికారి శివారెడ్డి తెలిపారు.గత ఐదు రోజులుగా ఆర్టీజీఎస్ పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫేర్ మానిటరింగ్ టీముల ద్వారా అభిబస్, రెడ్ బస్ తదితర ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములలోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.
ఆర్టీసీ నిర్దేశించిన ఛార్జీలపై గరిష్టంగా 50 శాతం వరకు మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువగా టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని



రాష్ట్రవ్యాప్తంగా 24 గంటలు పనిచేసే హెల్ప్‌లైన్ నెంబర్ 9281607001 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు. ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.
మోటార్ వాహన తనిఖీ అధికారులతో కలిసి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మోటార్ వాహన తనిఖీ అధికారులతో కలిసి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ఐదు రోజులుగా నిర్వహించిన తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన పలు ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి, పన్ను, పర్మిట్ తదితర నిబంధనలు ఉల్లంఘించిన నాలుగు బస్సులపై కేసులు నమోదు చేసి మొత్తం రెండు లక్షల తొంభై రెండు వేల రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక తనిఖీలు మరియు పర్యవేక్షణ జనవరి 18 వరకు కొనసాగుతాయని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రవాణా శాఖ అధికారి శివారెడ్డి తెలిపారు.

## 2026 సంక్రాంతి సంబరాలను నిర్వహించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.






**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జనవరి 13:**
ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో 2026 సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఎద్దుల పాపమ్మ కాలేజ్ గ్రౌండ్ లో ముగ్గుల పోటీలు, మరియు సాంస్కృతిక కార్యక్రమాలు భరతనాట్యం మరియు కోలాటం ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రజలందరితో కలిసి భోగిమంటలు వేసి అందులో పాల్గొనడం జరిగింది.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలతోపాటు కూర్చొని వీక్షించడం జరిగింది. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



మాట్లాడుతూ సంక్రాంతి పండగ మీ అందరితో చేసుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని ఈ సంబరాలు చేసుకుంటుంటే సొంత నా ఫ్యామిలీతో ఉన్నట్లు ఉందని ఇప్పుడే కాకుండా రాబోయే రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఇంకా ఘనంగా సంక్రాంతి పండుగను నిర్వహించుకుందామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి తిరుమల తిరుపతి విఐపి దర్శనం రెండవ బహుమతి ఫ్రిడ్జ్ మూడవ బహుమతి వాషింగ్ మిషన్ నాలుగో బహుమతి కూలర్ ఐదవ బహుమతి గ్రైండర్ ఇవ్వడం జరిగింది.
ముగ్గుల పోటీల్లో మరియు సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ఇవ్వడం జరిగింది.

## ఎమ్మెల్యే ప్రసాద్ గన్‌మెన్ షేక్ షావలిపై సస్పెన్షన్ వేటు



అనంతపురం, **జనవరి 13, ఆంధ్ర ప్రగతి** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గన్‌మెన్ షేక్ షావలిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఫక్రుద్దీన్‌పై.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచరులు దాడి చేసిన ఘటనలో షేక్ షావలి కూడా ఉన్నట్లు ఎస్పీకి ఫిర్యాదు అందింది. ఫిర్యాదుతో పాటు ఎమ్మెల్యే అనుచరులు దాడులు చేస్తున్న వీడియోలను బాధితుడు పోలీసులకు అందజేశారు. దీంతో ఎమ్మెల్యే గన్‌మెన్‌తో పాటు మరికొందరిపై నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన గన్‌మెన్ షేక్ షావలిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీచేశారు.

## కడియంలో మొక్కలతో సంక్రాంతి శోభ

కడియం, **జనవరి 13, ఆంధ్ర ప్రగతి** తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం కడియంలోని పల్ల వెంకన్న నర్సరీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక మొక్కల ఆకృతి సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సంక్రాంతి శోభను ప్రతిబింబించేలా భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాల ప్రత్యేకతను మొక్కల ద్వారానే రూపుదిద్దారు. ఆకృతిలో భోగి మంటలో పొంగుతున్న పాల కుండ, పతంగి, ఎద్దు, కోడిపుంజు వంటి పండుగకు ప్రతీకలైన అంశాలను సృజనాత్మకంగా మొక్కలతో తీర్చిదిద్దారు. అలానే చివరలో 'హ్యాపీ పొంగల్' అంటూ శుభాకాంక్షలు చెప్పడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వినూత్న రూపకల్పనను పల్ల వెంకన్న నర్సరీ అధినేత పల్ల సత్యనారాయణ మూర్తి (సత్తిబాబు) కుమారులు, యువ రైతులు పల్ల వెంకటేష్, పల్ల వినయ్ కుమార్ రూపొందించారు. సంప్రదాయ పండుగ సంస్కృతిని పర్యావరణహితంగా ప్రజలకు చేరువ చేయాలన్న ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేశామని వారు తెలిపారు.

----------------

## తెలుగు ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు

**భోగి మంటలు ప్రతి కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని ఆకాంక్ష**

**ప్రజల ఆశయాల సాధనకు అండగా ఉంటానని హామీ**

**అందరి జీవితాలు భోగభాగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నట్లు వెల్లడి**

**జనవరి 13, ఆంధ్ర ప్రగతి**
భోగి పండుగ (జనవరి 14) సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి ముగ్గులతో తెలుగు లోగిళ్లు కళకళలాడుతున్న వేళ, ప్రతి ఒక్కరూ ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.



ఈ మేరకు ఆయన మంగళవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. "దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని మనసారా కోరుకుంటున్నాను. ప్రజల ఆశావహ దృక్పథంతో కూడిన ఆలోచనలు సాకారం కావాలి. అందుకు నేను మీకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.
ప్రతి ఒక్కరి జీవితం భోగభాగ్యాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ మరోమారు భోగి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తన సందేశంలో వివరించారు.

## 55 ఏళ్లకు రోడ్డు పనులకు మోక్షం

### పనులు పూర్తి కావడంతో గ్రామస్థుల హర్షం

పార్వతీపురం, **జనవరి 13, ఆంధ్ర ప్రగతి** బలిజిపేట మండల కేంద్రంలోని కొత్తగళావల్లి గ్రామంలో 55 ఏళ్ల తర్వాత రోడ్డు నిర్మాణ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఆ గ్రామస్థుల దశాబ్దాల నాటి కల ఎట్టకేలకు నెరవేరింది. తారురోడ్డు నిర్మాణ పనులు మంగళవారం పూర్తి కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగళావల్లి ప్రజలు దాదాపు 55 ఏళ్ల నుంచి రోడ్డు కావాలని అధికారులకు విన్నవించుకున్నారు. ఇప్పటివరకు ఎవరూ రోడ్డు నిర్మాణానికి ముందుకు రాలేదు. ఈ విషయాన్ని తెదేపా నేత, స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన ఏడాది క్రితం రెండు కిలోమీటర్ల మేర తారురోడ్డు, కల్వర్టు నిర్మాణానికి రూ. 2 కోట్లు నిధులను మంజూరు చేయించారు. దీంతో ఈ పనులు నేటితో పూర్తవడంతో గ్రామస్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే విజయచంద్ర మంగళవారం వెంగాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ఐ లవ్ వెంగాపురం' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బలిజిపేట మండలంలోని అనుసంధాన రోడ్లతో పాటు గ్రామీణ రహదారులన్నింటినీ అభివృద్ధి చేస్తానన్నారు. అందుకోసం నిధులు మంజూరు చేసి రోడ్ల అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

# తెలుగువారి
# గొప్ప పండుగ
# సంక్రాంతి..!



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 13:**
తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగను కుటుంబ సమేతంగా మూడు రోజుల పాటు వైభవంగా జరుపుకుంటారు. మొదటి రోజు భోగి పళ్ళతో భోగభాగ్యాలు కలగాలని జరుపుకునే పండుగ నే భోగి పండుగ.

## "భోగి"పండుగ



ఆంధ్రప్రదేశ్,తెలంగాణా రాష్ట్రల తోపాటు తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్ తదితర రాష్ట్రాలలో సంక్రాంతి పండుగను చాలా వైభవంగా జరుపుకుంటారు. మూడు రోజులపాటు జరిగే ఈ పండుగను భోగి, సంక్రాంతి, కనుమ పేర్లతో వైభవంగా నిర్వహిస్తారు.
సంక్రాంతి పండుగకు వచ్చే ముందురోజున "భోగి" పండుగ జరుపుకుంటాం. సూర్యుడు ఒక రాశి నుంచి ఇంకో రాశిలోకి ప్రవేశించే ముందు రోజునే భోగి అంటారు. భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజు అని అర్థం ఎలాగంటే పాడి పంటలు సమృద్ధిగా ఇండ్లకు వచ్చే కాల సమయం.ఈ రోజు సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి అభ్యంగన స్నానానంతరం ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేసుకొని పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలికి భోగి మంటలలో పాత పనికిరాని వస్తువులను వేసి పీడలను,అరిష్టాలను తొలగించుకుంటారు. తెల్లవారకముందే భోగి మంటలతో మొదలుకుని కుటుంబంలో ఆనంద కోలాహలం ప్రారంభం అవుతుంది.మనలో ఉన్న బద్ధకాన్ని,అశ్రద్ధను,మనసులో ఉన్న చెడు తలంపులను ఈ భోగి మంటలలో వేసి ఈ రోజు నుండి నూతన ఆనంద,ఆప్యాయతలతో కూడుకొని ఉన్నజీవితాన్ని ప్రారంభిస్తున్నాము అని ఆత్మారామునికి మాట ఇచ్చి భవగత్ సన్నిదిలో నిశ్చయ సంకల్పం చేసుకోవడం జరుగుతుంది. ఐదు సంవత్సరాలలోపు చిన్నపిల్లలకు భోగి పండ్లను పోయడం వలన వారికి ఉన్న బాలారిష్టాలు,ఇతర దోషాలు తొలగి పోతాయి.పిల్లలకు భోగి పండ్లను సాయంకాల సమయంలో పోస్తారు.ఈ భోగి పండ్లలో రేగుపండ్లు,జీడిపండ్లు,కొన్ని చిల్లర నాణేములను,బియ్యం పిండితో చేసి నువ్వుల నూనేలో వేయించిన చిన్ని చిన్న వేపగింజల ఆకారంలో తాల్కలు,చెరుకుగడ ముక్కలను ఈ ఐదింటిని ఒకచోట కలిపి ఇంట్లో ఉన్న పిల్లలో ఐదు సంవత్సరాల వయస్సు కలిగిన వారికి కొత్త బట్టలు వేసి కూర్చోవడానికి చాప,దుప్పటి లాంటిది వేసి తూర్పు వైపు ముఖం ఉండేలాగ కూర్చో బెట్టి నుదటన కుంకుమ బొట్టు పెట్టి ఇరుగు పోరుగు పిల్లలను పిలిచి భోగి పండ్లను రెండు చేతులతో పిల్లల తలపై నుండి క్రిందకు జారపడే లాగ పోయాలి. ఆ క్రింద పడిన భోగి పండ్లను పిల్లలు సరధా పడుతు,పోటి పడుతూ ఏరుకుని తింటారు. ఈ సంక్రాంతి భోగి రోజు కొన్ని ప్రాంతలలో ముత్త్యైదువలు కొత్త గాజులు వేసుకుంటారు.గాజులు తొడిగిన గాజుల వ్యాపారికి వారి పంట పోలాలలో పండిన కొత్త వడ్లను,ధాన్యములను అనవాయితిగా ఇచ్చి సంత్రుప్తిగా సాగనంపుతారు.ఇంటికి వచ్చిన కొత్త అళ్ళులు,కూతుర్లతో సరదాగా ఆనందగా ఉంటారు.ఈ రోజును కుటుబంలో ఎంతగానో ఆనంద ఆప్యాయతల మధ్య అనుభూతులు పొందుతారు.పేద గొప్ప అనే తారతమ్యం లేకుండా కుటుంబ సభ్యులు,ఆత్మీయులతో ఆనందగా గడుపుతారు.
ఇక భోగి రోజు సాయంత్రంపూట అందరి ఇళ్లలోనూ ఏర్పాటుచేసే బొమ్మల కొలువంటే పిల్లలకు భలే సరదా సుమండీ. ఈ బొమ్మల కొలువుల్లో పిల్లలు వారి దగ్గర ఉండే అన్నిరకాల ఆట వస్తువులను ఉంచి సంతోషిస్తారు. అలాగే ఈ సందర్భంగా తల్లులు పేరంటాన్ని ఏర్పాటు చేసి ఇరుగుపొరుగు మహిళలకు పసుపు కుంకుమలు అందిస్తారు. దీనికి ప్రతిగా వారంతా రేగిపళ్లు, పువ్వులు, రాగి నాణాలను చిన్నారుల తలలపై ధారగా పోస్తారు. ఆ తర్వాత వారిని మనస్ఫూర్తిగా దీవించి వెళతారు. రైతుల ఇళ్లల్లో ధాన్యలక్ష్మి సమృద్ధిగా ఉంటుంది కాబట్టి, ఈ మూడురోజులపాటు కొత్తబట్టలను కొనుక్కుని కట్టుకోవటంతోపాటు, అనేక పిండివంటలతో విందు చేసుకుంటారు.
సంక్రాంతి పండుగ అనగానే మనకు బాగా గుర్తుకు వచ్చేవి ముగ్గులురథం ముగ్గ
గొబ్బెమ్మలుబోగిమంట బోగిపళ్ళు
తిల తర్పణం సంకురుమయ / సంక్రాంతి
పురుషుడు
హరిదాసుగంగిరెద్దు

## సంక్రాంతి పండుగ

సంక్రాంతి అనగా సూర్యుడు రాశిలో ప్రవేశించడం. సూర్యుడు రాశిలో ప్రవేశించడాన్ని సంక్రమణము అంటారు.అయితే ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు.అయితే మనకు పన్నెండు రాశులు ఉన్నాయి.ఆ పన్నెండు రాశులలోకి సూర్యుడు ప్రవేశించే క్రమంలో మనకు పన్నెండు సంక్రాంతులు వస్తాయి. సూర్య సంక్రమణం జరిగేటపుడు సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ సంక్రాంతి అంటారు. ఇలా ప్రతి మాసం ఒక సంక్రాంతి ఉంటుంది.సౌరమాన కాలెండరులో ప్రతినెల ఒక సంక్రాంతితో ప్రారంభమవుతుంది. దీనిని భారతదేశంలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, ఒడిషా, పంజాబ్, గుజరాత్ మొదలగు రాష్ట్రాలలో పాటిస్తారు. మరొకవైపు బెంగాలీ కాలెండరు మరియు అస్సామీ కాలెండరులలో ప్రతి నెల చివరి రోజున సంక్రాంతిగా పరిగణిస్తారు.
సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుంది. ఆ తరువాత కుంభ, మీన, మేష,వృషభ, మిథున రాశులలో కొనసాగినంత కాలము ఉత్తరాయణము. శారీరక పరిశ్రమకు, పూజలకు, సాధనలకు, కృషికి అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము ఉత్తరాయనము.కర్కాటక రాశిలోకి సూర్యుడు ప్రవేశించిన దగ్గరినుండి మొదలై, ఆ తరువాతసింహ, కన్య, తుల, వృశ్చికం, ధనూ రాశు లలో కొనసాగినంత కాలము దక్షిణాయణము. మానసికమైన అర్చనకు,ధ్యానానికీ, యోగానికీ, దీక్షలకు,బ్రహ్మచర్యానికి, నియమ నిష్టలకు అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము దక్షిణాయణము. పన్నెండు నెలల సంవత్సర కాలములో ఆరు నెలల దక్షిణాయణము దేవతలకు ఒక రాత్రి, ఆరు నెలల ఉత్తరాయణము దేవతలకు ఒక పగలు. కనుక దేవతలు మేలుకునే కాలము ఉత్తరాయణ పుణ్య కాలము. కనుకనే ఉత్తరాయనము వరకూ ఎదురు చూసి ఉత్తరాయణము ప్రవేశించిన తర్వాత తనువును చాలించాడు మహానుభావుడైన భీష్ముడు. "సంక్రాంతి" లేదా "సంక్రమణం" అంటే చేరుట అని అర్థం. జయసింహ కల్పద్రుమం అనే గ్రంథంలో "సంక్రాంతి"ని ఇలా విర్వచించారు – తత్ర మేషాదిషు ద్వాదశ రాశి క్రమణేషు సంచరతః సూర్యస్య పూర్వస్మాద్రాశే ఉత్తరః రాశౌ సంక్రమణ ప్రవేశః సంక్రాంతిః – మేషం మొదలైన 12 రాశు లలో సంచరించే సూర్యుడు ముందున్న రాశి నుండి తరువాతి రాశిలోనికి ప్రవేశించడమే సంక్రాంతి – సూర్యుని చలనంలో (రథయాత్రలో) ఘట్టాలు నాలుగు. అవి మేష, తుల, కటక, మకర సంక్రమణాలు. వీటిలో మకర సంక్రమణాన్ని "సంక్రాంతి పండుగ"గా వ్యవహరిస్తారు.మార్గశిరం పూర్తి కాగానే ఉత్తరాయణం మొదలవుతుంది. సూర్యుడి చుట్టూ భూమి పరిభ్రమించే మార్పు క్రమంలో తన చుట్టూ తాను కూడా తిరుగుతుంది.అందువలన సూర్యుడు ఆరు నెలలు ఉత్తరం వైపు ఆరు నెలలు దక్షిణం వైపు కనిపిస్తాడు.ఇలా ఉత్తరం వైపు కనిపించే క్రమమే ఉత్తరాయణం అంటారు.దక్షిణం వైపు కనిపించే క్రమం దక్షిణాయనం. మనకు ఒక సంవత్సరం కాలము అయితే దేవుళ్ళకు ఒక రోజు. అయితే ఒక రోజులో పగలు అనేది ఉత్తరాయణం. రాత్రి అనేది దక్షిణాయణం.. ఈ ఉత్తరాయణమనేది అందుకే మనకు అంత ముఖ్యం.. ఈ రోజు కోసమే భీష్ముడు ఎదురుచూసి ఉత్తరాయణ పుణ్య ఘడియలలోనే పరమపదించారు.

## కనుమ పండుగ


కనుమ ను పశువుల పండుగగా వ్యవహరిస్తారు. పంటలు చేతికి అందడంలో తమకు సహాయపడిన పశు పక్షాదులను పూజిస్తారు. సంవత్సరంలో మిగిలిన రోజులన్నీ తమతో పాటు కష్టపడి పనిచేసిన ఆవులను, ఎద్దులను బర్రెలను పూజించి ప్రేమగా



చూసుకునే రోజు ఇదే. పక్షులు కూడా రైతన్ననేస్తాలే. అందుకే వాటి కోసమే అన్నట్టు ఇంటి గుమ్మానికి ధాన్యపు కంకులు వ్రేలాడ దీస్తారు.
సంక్రాంతి వరసలో వచ్చే చివరి పండగను కనుమ పండగ అంటారు దీన్నె పశువులు పండగ అని కూడా అంటారు.ఒక సంవత్సరం పాటు తమ యజమానులకు వెట్టి చాకిరి చేసిన మూగజీవాలైన పశువులకు ఈ రోజు పండుగే.
ఆ రోజు ఇంటి కొకరు చొప్పున తెల్లవారక ముందే ఒక కత్తి, ఒక సంచి తీసుకొని సమీపంలో ఉన్న అడవికి బయలు దేరుతారు. అక్కడ దొరికే నానా రకాల వన మూలికలు, ఔషధ మొక్కలు, సేకరిస్తారు .కొన్ని చెట్ల ఆకులు, కొన్ని చెట్ల బెరుడులు, కొన్ని, చెట్ల పూలు, వేర్లు, కాండాలు, గడ్డలు, ఇలా చాల సేకారిస్తారు. కొన్ని నిర్ధుష్టమైన చెట్ల భాగాలను మాత్రమే సెకరించాలి, అనగా, మద్ది మాను, నేరేడి మానుచెక్క, మోదుగ పూలు, నల్లేరు, మారేడు కాయ, ఇలా అనేక మూలికలను సేకరించి ఇంటికి తీసుకొచ్చి వాటిని కత్తితో చిన్న ముక్కలుగా కత్తిరించి, ఆ తర్వాత దానికి పెద్ద మొత్తంలో ఉప్పు చేర్చి రోట్లో వేసి బాగా దంచు తారు. అదంతా మెత్తటి పొడిలాగ అవుతుంది. దీన్ని ఉప్పు చెక్క అంటారు ఇది అత్యంత ఘాటైన మధుర మైన వాసనతో వుంటుంది. దీన్ని పశువులకు తిని పించాలి. ఇదొక పెద్ద ప్రహసనం. అవి దీన్ని తినవు. అంచేత ఒక్కొక్క దాన్ని పట్టుకొని దాని నోరు తెరిచి అందులో ఈ ఉప్పు చెక్కను చారెడు పోసి దాని నోరు మూస్తారు. అప్పుడు ఆపశువు దాన్ని మింగు తుంది.. ఇలా ఒక్కదానికి సుమారు రెండు మూడు దోసిళ్ల ఉప్పు చెక్కను తిపిస్తారు. గొర్రెలు మేకలు ఐతే కొన్ని వాటంతటే తింటాయి. లేకుంటే వాటిక్కూడ తినిస్తారు. ఏడాది కొకసారి ఈ ఉప్పుచెక్కను తినిపిస్తే అది పశువులకు సర్వరోగ నివారణి అని వీరి నమ్మకం. అది నిజమే కావచ్చు, ఎంచేతంటే అందులో వున్నవన్ని, ఔషధాలు, వన మూలికలే గదా.
ఆ తర్వాత పశువులన్నింటిని పొలాల్లోని బావుల వద్దకు గాని, చెరువుల వద్దకు గాని తోలుక పోయి, స్నానం చేయించి, లేదా ఈత కొట్టించి, ఇంటికి తోలుకొస్తారు. ఆ తర్వాత వాటి కొమ్ములను, పదునయిన కత్తితో బాగా చెలిగి వాటికి రంగులు పూస్తారు. మంచి కోడెలున్న వారు వాటి కొమ్ములకు ఇత్తడి కుప్పెలు తొడిగి. మెడలో మువ్వల పట్టీలు, మూతికి మూజంబరాలు అలంకరిస్తారు. అన్నింటికి కొత్త పగ్గాలు వేస్తారు. ఈ సమయంలో చేలన్నీ పరిగిలి పోయి వున్నందున పశువులన్నింటిని వదిలేస్తారు.
సాయంకాలం ఊరు ముందున్న కాటమరాజును పునప్రతిష్టించి వూరులో ప్రతి ఇంటి నుండి ఆడవారు కాటమరాజు ముందు పొంగిలి పెడ్తారు. పొంగిలి అంటే కొత్త కుండలో, కొత్తా బియ్యం, కొత్త బెల్లం వేసి అన్నం వండడం. ఒక నెల ముందు నుండే కాటమరాజు ముందు ఆ దారిన వచ్చి పోయే ఊరి వారు రోజుకొక కంపో, కర్రో తెచ్చి అక్కడ కుప్పగా వేస్తారు. ఈ రోజుకు అది ఒకపెద్ద కుప్పగా తయారయ ఉంటుంది. దాన్ని "చిట్లా కుప్ప" అంటారు. చీకటి పడే సమయానికి పొంగిళ్లు తయారయి వూంటాయి. ఊరి చాకలి కాటమరాజు పూజ కార్యక్రమం ప్రారంబించి దేవుని ముందు పెద్ద తళిగ వేస్తారు. అనగా ప్రతి పొంగలి నుండి కొంత తీసి అక్కడ ఆకులో కుప్పగా పెడతారు, పూజానంతరం మొక్కున్న వారు, చాకిలి చేత కోళ్లను కోయించు కుంటారు. అప్పటికి బాగా చీకటి పడి వుంటుంది. అప్పటికి పశు కాపరు లందరూ ఊరి పశువు లన్నింటిని అక్కడికి తోలుకొని వస్తారు. పూజారి అయిన చాకలి తళిగలోని పొంగలిని తీసి ఒక పెద్దముద్దగా చేసి అందులో సగం పోలిగాని కిచ్చి (పశువుల కాపరి) తినమని చెప్పి, తర్వాత అక్కడున్న చిట్లాకుప్పకు నిప్పు పెడతారు. పెద్ద మంట పైకి లేవగా పోలిగాడు పశువులన్నింటిని బెదరగొట్టి.. చెదర గొట్టతాడు. అవి బెదిరి చేలెంబడి పరుగులు తీస్తాయి, ఆ సమయంలో పశువులను బెదర గొడుతున్న పోలిగాని వీపున చాకలి తనచేతిలో వున్న మిగిలిన సగం పొంగలి ముద్దను అతని వీపు మీద కొడతాడు. దానిని పిడుగు ముద్ద అంటారు. వాడు పరిగెడుతాడు .ఆ తర్వాత అందరు అక్కడ మిగిలిన తళిగలోని ప్రసాదాన్ని తిని మొక్కులు తీర్చుకొని చిట్లకుప్ప మంట వెలుగులో తమ కోళ్లను కోసుకొని పొంగళ్లను తీసుకొని తాపీగా ఇళ్ల కెళతారు. ఈ సందార్భంగా పెద్ద మొక్కున్న వారు పొట్టేళ్లను కూడా బలి ఇస్తారు. దాని రక్తాన్ని అన్నంలో కలిపి ఒక కుప్ప పెడతారు. దాన్ని" పొలి" అంటారు. ఆ "పొలి"ని తోటోడు గాని, నీరు గట్టోడు గాని తీసుకొని పోయి అందరి పొలాల్లో,చెరువుల్లో, బావుల్లో "పొలో.... పొలి" అని అరుప్పు చల్లుతాడు. అప్పుడే కొత్త మొక్కులు కూడా మొక్కు కుంటారు. అంటే, తమ పశు మందలు అభివృద్ధి చెందితే రాబోయే పండక్కి పొట్టేలును, కోడిని ఇస్తామని కాటమ రాజుకు మొక్కు కుంటారు .అప్పటికప్పుడే ఒక పొట్టేలి పిల్లను ఎంపిక చేస్తారు. ఆ విధంగా పశువుల పండగ పరిసమాప్తి అవుతుంది.








## రెండో వన్డేలో టీమిండియాలో

# భారీ మార్పులు



**● నేడు రాజ్‌కోట్‌లో భారత్, న్యూజిలాండ్‌ల మధ్య రెండో వన్డే ● ఇప్పటికే సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఇండియా**

రాజ్‌కోట్‌లో భారత్, న్యూజిలాండ్‌ల మధ్య నేడు జరగనున్న రెండో వన్డే మ్యాచ్ చాలా ప్రత్యేకం. మొదటి మ్యాచ్ గెలిచిన ఇండియా ఇప్పటికే సిరీస్‌లో 1–0 ఆధిక్యంలో ఉంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత జట్టు రెండో మ్యాచ్ కూడా గెలిస్తే, 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 2–0తో తిరుగులేని ఆధిక్యాన్ని సాధిస్తుంది. మరో వన్డే మిగిలి ఉండగానే సిరీస్ సొంతం చేసుకుంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత క్రికెట్ టీమ్ మేనేజ్‌మెంట్ పటిష్టమైన, బ్యాలెన్స్‌డ్ టీమిండియా ప్లేయింగ్ ఎలెవెన్‌ను బరిలోకి దించాలని చూస్తోంది. అయితే, రెండో వన్డేకి ముందు భారత జట్టుకు ఒక ఎదురుదెబ్బ తగిలింది. ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ గాయం కారణంగా సిరీస్ నుంచి వైదొలిగాడు. వడోదరలో జరిగిన తొలి వన్డేలో బౌలింగ్ చేస్తుండగా సుందర్ కు సైడ్ స్ట్రెయిన్ సమస్య వచ్చింది. ఆ తర్వాత మెడికల్ టీం సలహా మేరకు మిగిలిన రెండు మ్యాచ్‌లకు విశ్రాంతి ఇచ్చారు. సుందర్ లేకపోవడం జట్టు కూర్పుపై కొత్త చర్చకు దారితీసింది. వాషింగ్టన్ సుందర్ సిరీస్ నుంచి దూరం కావడంతో భారత జట్టు 26 ఏళ్ల ఆయుష్ బదోనిని వన్డే జట్టులోకి తీసుకుంది. ఇప్పుడు రాజ్‌కోట్‌లో బదోనికి భారత్ తరపున వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం లభించనుంది. ఇండియాకు 5వ స్థానంలో పరుగులు చేయగల, బౌలింగ్ లో కూడా సహాయపడే ఆల్ రౌండర్ అవసరం ఉంది. బదోని ఈ విభాగానికి సరిగ్గా సరిపోతాడు.ఆయుష్ బదోని దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్నాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025–26లో ఢిల్లీ తరపున బ్యాట్, బాల్ రెండింటితోనూ సహకరించాడు. రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో కీలక సమయాల్లో వికెట్లు తీసి తన ఆల్ రౌండ్ ప్రతిభను కూడా ప్రదర్శించాడు. అతని వద్ద ఆఫ్ స్పిన్ బౌలింగ్ ఎంపిక ఉంది, ఇది రాజ్‌కోట్ పిచ్‌పై ఉపయోగకరంగా ఉంటుంది.జట్టులో నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్ వంటి ప్రత్యామ్నాయాలు కూడా ఉన్నాయి. అయితే రెడ్డి ఒక ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ మరియు జట్టు ఇప్పటికే ముగ్గురు ఫాస్ట్ బౌలర్లతో బరిలోకి దిగే యోచనలో ఉంది. అదే సమయంలో, జురెల్ వికెట్ కీపర్–బ్యాట్స్‌మన్ మరియు బౌలింగ్ చేయడు, ఇది జట్టు సమతుల్యతను దెబ్బతీస్తుంది.

## టీ20ల్లో కొత్త చరిత్ర సృష్టించనున్న

# వైభవ్ సూర్యవంశీ

భారత క్రికెట్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకే ఒక్క పేరు మార్మోగిపోతుందొ అదే వైభవ్ సూర్యవంశీ. బీహార్‌కు చెందిన ఈ 14 ఏళ్ల కుర్రాడు తన బ్యాటింగ్ విధ్వంసంతో ప్రపంచ క్రికెట్ దిగ్గజాలను సైతం ఆశ్చర్యపరుస్తున్నాడు. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి, అతి పిన్న వయసులో సెంచరీ చేసిన ఆటగాడిగా ఇప్పటికే చరిత్ర సృష్టించిన వైభవ్, ఇప్పుడు మరో భారీ ప్రపంచ రికార్డుపై కన్నేశాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 1000 పరుగుల మైలురాయిని చేరుకోవడానికి అతను కేవలం 299 పరుగుల దూరంలో ఉన్నాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ తన టీ20 కెరీర్‌లో 18 ఇన్నింగ్స్‌లలో 701 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే.. ఏకంగా 204.37 స్ట్రైక్ రేట్‌తో అతను బ్యాటింగ్ చేస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన మ్యాచుల్లో 62 సిక్సర్లు, 53 ఫోర్లు బాదాడు. ఇప్పుడు అతను తన తదుపరి 5 ఇన్నింగ్స్‌లలో 299 పరుగులు సాధిస్తే, ప్రపంచంలోనే అత్యంత వేగంగా 1000 టీ20 పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా షాన్ మార్ష్, బ్రాడ్ హాడ్జ్ లతో కలిసి అగ్రస్థానంలో నిలుస్తాడు. ఒకవేళ కేవలం 4 ఇన్నింగ్స్‌లలోనే ఈ పరుగులు చేస్తే, అతను ఈ రికార్డుకు ఏకైక యజమాని అవుతాడు. ప్రస్తుతం టీ20ల్లో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రికార్డు ఆస్ట్రేలియా ఆటగాళ్లు షాన్ మార్ష్, బ్రాడ్ హాడ్జ్ (చెరో 23 ఇన్నింగ్స్‌లు) పేరిట ఉంది. వారి తర్వాత మాథ్యూ హేడెన్ (24 ఇన్నింగ్స్‌లు) ఉన్నాడు. భారతీయుల విషయానికి వస్తే, దేవదత్ పడిక్కల్ 25 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించి టాప్‌లో ఉన్నాడు. ఇప్పుడు వైభవ్ గనుక తన ఫామ్‌ను కొనసాగిస్తే వీరందరి రికార్డులు కనుమరుగవ్వడం ఖాయం. ముఖ్యంగా ఐపీఎల్ 2026 సీజన్ వైభవ్ కెరీర్‌కు అత్యంత కీలకం కానుంది. కేవలం ఐపీఎల్ లేదా దేశీయ క్రికెట్ మాత్రమే కాదు, త్వరలో జరగనున్న ఐసీసీ అండర్–19 ప్రపంచకప్‌లో కూడా వైభవ్ సూర్యవంశీ భారత జట్టులో కీలక ఆటగాడిగా ఉన్నాడు. ఆయుష్ మాత్రే సారథ్యంలో టీమిండియా బరిలోకి దిగుతుండగా, వైభవ్ తన మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్‌కు ఆరోసారి ప్రపంచకప్ అందిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఇటీవల ఆసియా కప్‌లో కేవలం 32 బంతుల్లోనే సెంచరీ బాదిన వైభవ్, అదే ఊపును కొనసాగిస్తే 1000 పరుగుల ప్రపంచ రికార్డు సాధించడం అతనికి పెద్ద కష్టమేమీ కాదు.



## చరిత్ర సృష్టించేందుకు

# రోహిత్ శర్మ సిద్ధం



భారత క్రికెట్ జట్టు మాజీ సారథి, 'హిట్ మ్యాన్' రోహిత్ శర్మ మరో అరుదైన మైలురాయిని అందుకునేందుకు సిద్ధంగా ఉన్నాడు. న్యూజిలాండ్‌తో రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో నేడు జరగనున్న రెండో వన్డే ఇంటర్నేషనల్ (మ్యాచ్‌లో రోహిత్ సరికొత్త చరిత్ర సృష్టించే అవకాశముంది. వన్డే ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ శర్మ ప్రస్తుతం దూసుకుపోతున్నాడు. ఇప్పటివరకు 280 వన్డేల్లో 272 ఇన్నింగ్స్ ఆడిన రోహిత్, 49.11 సగటుతో మొత్తం 11,542 పరుగులు చేశాడు. ఈ రెండో వన్డేలో రోహిత్ మరో 38 పరుగులు చేస్తే, దక్షిణాఫ్రికా దిగ్గజ ఆల్ రౌండర్ జాక్వెస్ కల్లిస్ (11,579 పరుగులు) రికార్డును అధిగమిస్తాడు. తద్వారా వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఎనిమిదవ ఆటగాడిగా రోహిత్ నిలుస్తాడు.కేవలం పరుగులే కాదు, హాఫ్ సెంచరీల విషయంలోనూ రోహిత్ ఒక ముఖ్యమైన మైలురాయికి దగ్గరగా ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేస్తే, వన్డేల్లో అత్యధిక సార్లు 50ం స్కోర్లు చేసిన ఆటగాళ్ల జాబితాలో భారత దిగ్గజం రాహుల్ ద్రవిడ్‌తో (95 హాఫ్ సెంచరీలు) సమానంగా ఎనిమిదో స్థానంలో నిలుస్తాడు. ప్రస్తుతం రోహిత్ ఖాతాలో 94 యాభై ప్లస్ స్కోర్లు ఉన్నాయి.ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రికీ పాంటింగ్ వంటి దిగ్గజాలు రోహిత్ కంటే ముందున్నారు.వడోదరలో జరిగిన మొదటి వన్డేలో రోహిత్ శర్మ 26 పరుగులకే వెనుదిరిగినప్పటికీ, భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌లో 1–0 ఆధిక్యంలో ఉంది. అయితే, రాజ్‌కోట్ స్టేడియంలో టీమ్ ఇండియా రికార్డు 2020 నుంచి అంత ఆశాజనకంగా లేదు. ఈ నేపథ్యంలో, రోహిత్ తన వ్యక్తిగత రికార్డులతో పాటు జట్టుకు సిరీస్ విజయాన్ని అందించాలని అభిమానులు కోరుకుంటున్నారు. న్యూజిలాండ్‌తో రెండో వన్డేకు భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ఎల్ రాహుల్ (కీపర్), శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, అర్షదీప్ సింగ్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, ఆయుష్ బదోని.

## బెంగళూరు వరుసగా

# రెండో విజయం

మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 9 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. యూపీ నిర్దేశించిన 144 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ 12.1 ఓవర్లలో అలవోకగా ఛేదించింది. గ్రేస్ హారిస్ (85 పరుగులు; 40 బంతుల్లో) ధనాధన్ ఇన్నింగ్స్‌కు తోడు స్మృతి మంధాన (47ని పరుగులు) రాణించింది. యూపీ బౌలర్లలో శిఖా పాండేకు 1 వికెట్ దక్కింది. ఓ మోస్తారు ఛేదనలో ఆర్సీబీ దూకుడుగా ఆడింది. ముఖ్యంగా ఆర్సీబీ ఓపెనర్ గ్రేస్ (85 పరుగులు; 40 బంతుల్లో 10ఇ4, 5ఇ6) ధనాధన్ ఇన్నింగ్స్‌తో రఫ్ఫాడించింది. ముఖ్యంగా డాటిన్ వేసిన ఆరో ఓవర్‌లో హారిస్ చెలరేగింది. వరుసగా 4, 6, 4, 6, 6, 4 బాది 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసింది. ఆమెకు తోడుగా స్మృతి కూడా ఆకట్టుకుంది. ఈ ఇద్దరి జోరుకు ఆర్సీబీ 10 వికెట్ల తేడాతో నెగ్గేలా కనిపించింది. కానీ జట్టు స్కోర్ 137 పరుగుల వద్ద హారిస్ భారీ షాట్‌కు ప్రయత్నించి శిఖా బౌలింగ్‌లో ఔటైంది. ఆ తర్వాత రిచా ఘోష్ (4) మ్యాచ్ పూర్తి చేసింది. అంతకుముందు యూపీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. దీప్తి శర్మ (45ని పరుగులు; 35 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), డియాండ్రా డాటిన్ (40ని; 37 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. మెగ్ లానింగ్ (14 పరుగులు), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (20 పరుగులు), హర్లీన్ డియోల్ (11 పరుగులు) పరుగులు చేశారు. ఒక దశలో 7 ఓవర్లకు 39/1తో ఉన్న యూపీ తర్వాత ఎనిమిది బంతుల వ్యవధిలో 4 వికెట్లు కోల్పోయింది. దీంతో యూపీ 50 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో దీప్తి, డాటిన్ యూపీని ఆదుకున్నారు. ఈ జోడీ ఐదో వికెట్‌కు 70 బంతుల్లో 93 పరుగులు జోడించింది. ఆర్సీబీ బౌలర్లలో నాడైన్ డి క్లెర్క్, శ్రేయాంక పాటిల్ చెరో 2, లారెన్ బెల్ 1 వికెట్ దక్కించుకుంది. ఆర్సీబీకి ఇది వరుసగా రెండో విజయం కాగా, యూపీకి వరుసగా రెండో ఓటమి.




## రిటైర్మెంట్ ప్రకటించిన

# ఆస్ట్రేలియా కెప్టెన్ అలీసా హీలీ

ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ అలీసా హీలీ తన రిటైర్మెంట్ ప్రకటించడం క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. భారత్‌తో జరగనున్న సిరీస్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్–బై చెప్పబోతున్నట్లు ఆమె స్వయంగా వెల్లడించింది. ఆటపై ఉండాల్సిన పోటీతత్వం తగ్గిందని భావించడం వల్లే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు హీలీ పేర్కొంది. ఈ నిర్ణయాన్ని మంగళవారం జరిగిన ఓ పాడ్‌కాస్ట్‌లో తెలిపింది. ఫిబ్రవరి 15 నుంచి భారత్‌తో ప్రారంభమయ్యే సిరీస్ మ్యాచ్ ఆమెకు చివరిది. ఇందులోభాగంగా 3 టీ 20, 3 వన్డేలు, పెర్త్ వేదికగా 1 టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. తన కెరీర్‌ను స్వదేశంలో భారత్ జట్టుపై ముగించడం ఆనందంగా ఉందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. "ఆస్ట్రేలియా తరపున ఆడటం అంటే నాకు చాలా ఇష్టం. కానీ ఆటపై ముందు నుంచి ఉన్న పోటీ తత్వం ఇప్పుడు లేదు. అందుకే ఆట నుంచి రిటైర్ అవ్వాలని నిర్ణయించుకున్నాను. భారత్‌తో ఇక ముందు జరిగే టీ 20 మ్యాచ్‌లో నేను ఆడటంలేదు. కానీ స్వదేశంలో భారత్‌తో ఆఖరి సారిగా వన్డే ,టెస్ట్ మ్యాచ్‌లను ఆడే అవకాశం నాకు లభించినందుకు చాలా సంతోషంగా ఉంది" అని అలీసా హీలీ తెలిపారు.హీలీ తమ టీమ్ అందరినీ, వారితో కలిసి ఆడే ఆటను, అలానే జెర్సీని ఎంతో మిస్ అవుతానని తెలిపింది." నా జట్టుతో కలిసి ఆడే ఆట, చేసే అల్లరిని, నా గేమ్‌ను చాలా మిస్ అవుతాను. రిటైర్ అయిన తర్వాత నా దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉండదు. చివరి సారిగా ఈ జెర్సీని ధరించి ఆడే అవకాశం లభించినందుకు నేను కృతజ్ఞురాలిని" అని హీలీ అన్నారు. తాను గత కొన్ని సంవత్సరాలుగా గాయాలతో పోరాడటం చేస్తున్నట్లు, అది మానసికంగా తీవ్ర ప్రభావం చూపిందని హీలీ చెప్పింది. "కొన్ని గాయాల కారణంగా, నేను కొన్నిసార్లు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దాని కారణంగా ఆడేటప్పుడు శక్తి క్రమంగా తగ్గిపోయేది. ఈ క్రమంలో మళ్లీ పుంజుకోవడం కష్టంగా మారింది" అని తెలిపింది. వయసు పెరిగే కొద్దీ ఇంతకు ముందు ఉన్నంత పోటీ తత్వం తనలో లేదని క్రమంగా తగ్గుతుందని అమె అన్నారు. "నాలో మ్యాచ్ ఆడాలలన్న పోటీతత్వం ఉండేది. నేను పోటీపడాలనుకుంటాను, గెలవాలనుకుంటాను , మైదానంలో నన్ను నేను సవాల్ చేసుకోవాలనుకుంటాను. కానీ నాకు కొంచెం వయసు పెరిగే కొద్దీ, ఇంతకు ముందు ఉన్నంత పోటీ తత్వం నాలో లేదు. క్రమంగా తగ్గుతూ వస్తుంది" అని ఆమె స్పష్టం చేసింది. అలీసా హీలీ రిటైర్మెంట్ ప్రకటనపై క్రికెట్ ఆస్ట్రేలియా సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ స్పందించారు. మహిళా క్రికెట్ చరిత్రలో హీలీని అత్యుత్తమ క్రీడాకారిణిగా అభివర్ణించారు. "అలిస్సా ఈ ఆట చరిత్రలో అత్యుత్తమ క్రీడాకారిణులలో ఒకరు . తన 15 ఏళ్ల కెరీర్‌లో మైదానంలోనూ, బయట కూడా ఎంతో సహకారాన్ని అందించారు. ఆస్ట్రేలియన్ క్రికెట్ తరఫున, నేను అలిస్సాకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎంతో మందికి స్ఫూర్తినిచ్చి, తనతో పాటు ఆట తీరును కూడా మార్చింది" అని గ్రీన్‌బర్గ్ అన్నారు. గత పది సంవత్సరాలుగా మహిళా క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యంలో హీలీ కీలక పాత్ర పోషించింది.





# వివాదంలో యశ్ టాక్సిస్

## మహిళా కమిషన్ నోటీసులు

కన్నడ స్టార్ నటుడు యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'టాక్సిక్' చిత్రం ప్రస్తుతం వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా టీజర్‌ను ఇటీవల చిత్రబృందం విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా టీజర్‌లో అశ్లీలతతో పాటు అభ్యంతరకర సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయంటూ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆప్ రాష్ట్ర కార్యదర్శి ఉషా మోహన్ ఈ ఫిర్యాదులో పేర్కొంటూ.. టీజర్‌లోని దృశ్యాలు పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపేలా ఉన్నాయని, తక్షణమే ఈ టీజర్‌ను సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన మహిళా కమిషన్ వెంటనే రంగంలోకి దిగింది. టీజర్‌లోని అభ్యంతరకర దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. అంతేకాకుండా, దీనిపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశించింది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' అనే ఉపశీర్షికతో రూపొందుతున్న ఈ చిత్ర గ్లింప్స్‌లో ఇంటిమేట్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో నెట్టింట పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ విమర్శలపై దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ కాస్త ఘాటుగానే స్పందించారు. ఒక మహిళా దర్శకురాలు అయ్యుండి ఇలాంటి సన్నివేశాలను ఎలా చిత్రీకరించారు అంటూ వస్తున్న కామెంట్లను చూసి తాను ఏమాత్రం ఆశ్చర్యపోవడం లేదని, ఆ విమర్శలను తాను చాలా తేలిగ్గా తీసుకుంటున్నానని ఆమె స్పష్టం చేశారు.



తమిళ నటి ఆ పార్వతి తిరువోతు ఓ సినిమా షూటింగ్ లో తనకు జరిగిన చేదు సంఘటన గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తమిళ్ లో ధనుష్ హీరోగా 2013లో మరియన్ అనే సినిమా వచ్చింది. భరత్ బాలా దర్శకత్వం వహించిన ఈ సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమా షూటింగ్ గురించి మాట్లాడుతూ ' నేను తమిళంలో 'మరియన్' అనే సినిమాలో నటించాను.షూటింగ్ మొదటి రోజు షూటింగ్ లో హీరో ధనుష్ తో లవ్ సీన్ చేస్తున్నాను ఆ సీన్ లో నన్ను పూర్తిగా నీళ్లలో ముంచేశారు. వాళ్ళు నాపై నీళ్లు పోస్తున్నారు. సీన్ సరిగా రాలేదని మళ్ళీ మళ్ళీ నీళ్లు పోస్తూనే ఉన్నారు. అప్పుడు చాలా ఇబ్బంది పడ్డాను. కానీ నా చుట్టూ ఎవరూ నన్ను జాగ్రత్తగా చూసుకోలేదు. ఒకానొక సమయంలో నేను వాళ్ళ దగ్గరికి తిరిగి వెళ్లి హోటల్ కి వెళ్లి బట్టలు మార్చుకుని వస్తాను కాస్త బ్రేక్ ఇవ్వండి అని చెప్పను. వాళ్ళు కాదు అది సాధ్యం కాదు అని అన్నారు. నాకు ఇంకా ఓపిక నశించి గట్టిగా అరుస్తూ ' నేను పీరియడ్స్ లో ఉన్నాను. నేను వెళ్లాలి అని అరిచాను. వాళ్ళు ఏమనుకుంటారోనని కూడా నేను అసలు ఆలోచించలేదు. అప్పుడు సెట్ లో 50 మంది ఉన్నారు. వాళ్ళలో ముగ్గురు మాత్రమే అమ్మాయిలు. అవేవి పట్టించుకోకుండా నేను వెళ్ళిపోయానన్నారు. బట్టలు మార్చుకుందామన్న అదనంగా డ్రెస్ తెచ్చుకోక పోవడంతో ఇబ్బంది పడ్డానని వివరించారు.

---

# ఆనాటి ఘటన గుర్తు చేసుకున్న పార్వతి తిరువోతు

# బోల్డ్ మూవీ అన్న రజనీకాంత్... ఆనందంతో పొంగిపోయిన శివకార్తికేయన్

నటుడు శివకార్తికేయన్ నటించిన తాజా చిత్రం 'పరాశక్తి'పై అగ్ర తారల నుంచి ప్రశంసల వెల్లువెత్తుతున్నాయి. సూపర్‌స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్ ఈ సినిమాను ప్రత్యేకంగా అభినందించడం కోలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాన్ని శివకార్తికేయన్ స్వయంగా మీడియా సమావేశంలో పంచుకున్నారు.మంగళవారం చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో శివకార్తికేయన్ మాట్లాడుతూ.. "నా తలైవర్ రజనీకాంత్ సార్ నిన్న ఫోన్ చేసి సినిమా గురించి మాట్లాడారు. 'ఇది చాలా బోల్డ్ సినిమా. ముఖ్యంగా సెకండాఫ్ అద్భుతంగా ఉంది' అని మెచ్చుకున్నారు. నా నటనను కూడా ఆయన ప్రశంసించడం చాలా సంతోషాన్నిచ్చింది" అని తెలిపారు.అంతేకాకుండా, కమల్ హాసన్ కూడా సినిమా చూసి చిత్ర బృందాన్ని అభినందించారని శివకార్తికేయన్ వివరించారు. "కమల్ సార్ నుంచి ప్రశంసలు అందుకోవడం అంత సులభం కాదు. ఆయన నాతో ఐదు నిమిషాల పాటు సినిమా గురించి మాట్లాడారు. ఇది నాకు దక్కిన పెద్ద గౌరవం" అని ఆనందం వ్యక్తం చేశారు.సుధా కొంగర దర్శకత్వం వహించిన 'పరాశక్తి' చిత్రం, 1960లలో తమిళనాడులో జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమం నేపథ్యంలో తెరకెక్కింది. శివకార్తికేయన్‌కు ఇది 25వ చిత్రం కావడం విశేషం. ఆయన సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటించగా, అథర్వ కీలక పాత్ర పోషించారు. జి.వి. ప్రకాశ్ సంగీతం అందించిన ఈ సినిమా జనవరి 10న పొంగల్ కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చింది.




# జపాన్‌లో పుష్ప-2 విడుదల

## జపాన్ చేరుకున్న హీరో అల్లు అర్జున్






ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన 'పుష్పరాజ్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 16న జపాన్‌లో 'పుష్ప 2: ది రూల్' భారీ స్థాయిలో విడుదల కానున్న నేపథ్యంలో, ఈ చిత్ర ప్రమోషన్ల కోసం బన్నీ స్వయంగా రంగంలోకి దిగారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి జపాన్ రాజధాని టోక్యోకు చేరుకున్నారు. సోమవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భార్య స్నేహా రెడ్డి, పిల్లలు అయాన్, అర్హాలతో కలిసి కనిపించిన బన్నీ టోక్యో చేరుకున్నట్లు తెలుస్తుంది. టోక్యోలోని తన హోటల్ గది నుంచి నగర అందాలను చూపిస్తూ అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటో ప్రస్తుతం వైరల్ అవుతోంది.సినిమా విషయానికి వస్తే.. జపాన్ పంపిణీ సంస్థలు 'గీక్ పిక్చర్స్', 'షోచికూ' సంయుక్తంగా ఈ చిత్రాన్ని అక్కడ విడుదల చేస్తున్నాయి. జపాన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఈ సినిమాను అక్కడ 'పుష్ప కున్రిన్' అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో రష్మిక మందన్న 'జాతర' ఎపిసోడ్ మరియు ఫహాద్ ఫాసిల్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్ జపాన్ ఆడియన్స్‌ను కూడా మెప్పిస్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు ఇప్పటికే గ్లోబల్ వైడ్ వైరల్ అయ్యాయి. భారత్‌లో ఐదు భాషల్లో విడుదలైన 'పుష్ప 2', ఇప్పటికే సంచలన వసూళ్లతో 'ఇండస్ట్రీ హిట్'గా నిలిచింది. ఇప్పుడు జపాన్ మార్కెట్‌ను కూడా కొల్లగొట్టడం ద్వారా ఇండియన్ సినిమా ఖ్యాతిని మరింత పెంచాలని మైత్రీ మూవీ మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు.



# క్లైమాక్స్ లో పెద్ది.. ఫస్ట్ హాఫ్ కట్ రెడీగా!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథనాయకుడిగా బుచ్చిబాబు దర్శకత్వంలో -పెద్ది- తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే.ఆర్సీ 16వ చిత్రంగా ప్రేక్షకుల ముందుకొస్తుంది. అన్ని పనులు పూర్తి చేసి పాన్ ఇండియాలో మార్చి 27న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రిలీజ్ తేదీ విషయంలో టీమ్ ఎక్కడా రాజీ పడటం లేదు. ఎట్టి పరిస్థితుల్లో చెప్పిన తేదికే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని బుచ్చిబాబు అండ్ కో పని చేస్తుంది. ఇప్పటికే షూటింగ్ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. లిరికల్స్ సింగిల్స్ రూపంలో ప్రచారం కూడా మొదలు పెట్టారు.

తొలి లిరికల్ -చికిరి చికిరి- పాట ఏ రేంజ్ లో కనెక్ట్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. అన్ని పాటల రికార్డులను -చికిరి చికిరి- తిరగరాసింది. మోస్ట్ లవ్ బుల్ సాంగ్ గా నెట్టింట ట్రెండింగ్ లో నిలిచింది. రెహమాన్ ఈజ్ బ్యాక్ అనిపించిన సాంగ్ ఇది. చాలా కాలం తర్వాత రెహమాన్ తెలుగు సినిమాకు పనిచేయడం ...తొలి సాంగ్ సక్సెస్ అవ్వడంతో అతడు అంతే సంతోషంగా ఉన్నాడు. తర్వాత రిలీజ్ అయ్యే పాటలు ఎలా ఉంటాయి? అని శ్రోతల్లో ఆసక్తి పెరిగిపోతుంది. ఈనేపథ్యంలో తాజాగా షూటింగ్ అప్ డేట్ కూడా వచ్చేసింది.బ్యాలెన్స్ షూటింగ్ చకాచకా పూర్తి చేస్తున్నారు. దీనిలో భాగంగా క్లైమాక్స్ షూట్ హైదరాబాద్ లో ప్రారంభమైంది. ఓ భారీ సెట్ లో చరణ్ సహా ప్రధాన పాత్రలపై కీలక సన్నివేశాలతో పాటు, యాక్షన్ ఎపిసోడ్స్ ను చిత్రీకరిస్తున్నారు. సినిమాకు ఈ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని టీమ్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ప్రథమార్థం కట్ మొత్తం సిద్దమైందని నిర్మాణ వర్గాల నుంచి అందుతోన్న సమాచారం. అందులో మరేవ్వరు క్రాస్ చెక్ చేయాల్సిన పని కూడా లేదు. అంత కాన్ఫిడెంట్ గా బుచ్చిబాబు ప్రథమార్థం రెడీ చేసి పెట్టాడు.అలాగే సెకాండాఫ్ కి సంబంధించిన నిర్మాణ పనులు కూడా అంతే వేగంగా జరుగుతున్నాయి.

# మనశంకరవరప్రసాద్... తొలిరోజు 84 కోట్లు వసూళ్లు

'పండగకు వస్తున్నాం.. హిట్ కొడుతున్నాం..' అంటూ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చి సందడి చేశారు చిరంజీవి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదలైంది. ప్రీమియర్స్ నుంచే ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు హిట్ టాక్ రావడంతో మొదటిరోజు వసూళ్లపై అందరిలోను ఆసక్తి నెలకొంది. తాజాగా ఆ వివరాలను నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రీమియర్స్‌తో కలిపి మొదటి రోజు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.84 కోట్లు వసూలుచేసినట్లు వెల్లడించింది. 'మన శంకరవరప్రసాద్ గారు' బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టేశారంటూ పోస్టర్‌ను పంచుకుంది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు.

